# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 11-5-2024 | సంపుటి: 17 | సంచిక: 61 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్

**మిన్నంటిన హరహర మహదేవ్ నినాదాలు**

**తొలిదర్శనం చేసుకున్న సిఎం పుష్కర్‌సింగ్ థామి**



కేదార్‌నాథ్,మే10: పరమశివుడి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకుంది. శుక్రవారం అక్షయ తృతీయ శుభ సందర్భంగా.. భజనలు, 'హర్ హర్ మహాదేవ్' కీర్తనల మధ్య ఆలయ తలుపులను అధికారులు తెరిచారు. ఈ సందర్భంగా చాపర్లతో

మిగతా 2లో..

## ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్

**మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లే కూల్చేస్తారు**

**అవినీతి వల్లే కవిత జైలుకు వెళ్లారు**

**ఎన్నికల ప్రచారంలో ధర్మపురి అర్వింద్**



నిజామాబాద్,మే10: పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు.

మిగతా 2లో..




# దేశంకోసం బిజెపి గెలవాల్సిందే

పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే

## పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం

- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం
- కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం
- కాంగ్రెస్‌కు ఫారిన్‌లెన్స్‌తో చూడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం
- ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ
- పదేళ్లుగా దోచుకున్న బీఆర్ఎస్
- ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది
- బీఆర్ఎస్ బాటలో నడుస్తున్న కాంగ్రెస్
- కృష్ణా, తుంగభద్రలు పారుతున్నా నీటికరువే
- పాలమూరు బిడ్డలు వలస వెళ్లడం దారుణం
- టుక్‌డేటుక్‌డే గ్యాంగ్‌తో దేశానికి ప్రమాదం
- దేశహితంకోసం బిజెపిని గెలిపించాలి
- నారాయణపేట సభలో ప్రధాని మోడీ పిలుపు



హైదరాబాద్/నారాయణపేట,మే10: నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ

మిగతా స్టేట్ రౌండప్ లో

లూటీ.. లూటీ.. లూటీ.. ఇదే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. ఒక ఆర్.. తెలంగాణలో మరొక ఆర్ ఢిల్లీలో ఉన్నారు.. ఇద్దరు కలిసి హైదరాబాద్ ను, తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారు. ఇక్కడ మరొక ఆర్ కూడా ఉంది.. అదే రజాకార్ ట్యాక్స్.. వీరు ఎలా వసూలు చేస్తారనేది పాతబస్తీలో తెలుస్తుంది. పాత బస్తీలో కనీస సౌకర్యాలు కూడా లేవు. గతంలో చిన్న వర్షానికే నీట మునుగుతోంది. వీటిని పరిష్కరించమంటే మాత్రం పరిష్కరించడంలేదు. పవర్ కట్ కారణంగా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బీఆర్ఎస్ కు మీక ఓటేస్తే అది కాంగ్రెస్ కు వేసినట్లే.. కాంగ్రెస్ కు వేసే ఓటుతో ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాదు.. అందుకే కమలం పువ్వు గుర్తుకు ఓటేయండి.. హైదరాబాద్ తో పాటు ఇతర లోక్ సభ స్థానాల్లో పాత రికార్డులను బద్దలుచేస్తారా? లేదా?ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి లోక్ సభ సీట్ గెలుస్తుంది.. దాదాపు అన్ని పోలింగ్ బూత్ లో గెలిపించాలి' నరేంద్ర మోడీ

# రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యం

రాజ్యాంగ రక్షణె కాంగ్రెస్ తమ ప్రథమ లక్ష్యం

ప్రభుత్వరంగ సంస్థలను మిత్రులకు కట్టబెట్టిన మోడీ

- మోదీ తెలంగాణకోసం ఏంచేశారో చూపించాలి
- నల్లగొండ ప్రచారసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే
- అయనను టచ్‌చేసే వారు ఎవ్వరూలేరు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

నల్గొండ/హైదరాబాద్,మే10: దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. దేశపు రాజ్యాంగాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శుక్రవారం మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్ట్రో బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ.13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర

మిగతా 2లో..



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

- లిక్కర్‌స్కామ్ కేసులో సుప్రీం బెయిల్
- జూన్ 1వరకు బెయిల్ మంజూరు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
- కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు
- తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడుదల
- ఆప్ శ్రేణులు ఘన స్వాగతం

న్యూఢిల్లీ,మే10: లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ బెయిల్

మిగతా 12లో..



మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల

# పూర్తిచేస్తాం

## లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరందిస్తాం

- అభివృద్ధి సంక్షేమం కోసం ఆలోచించి కాంగ్రెస్ కు ఓటు వేయండి
- ఢిల్లీలో వంశీచంద్ గళం రాష్ట్రానికి అవసరం
- మఖ్తల్ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ ఎంట్రీతో దద్దరిల్లిన మఖ్తల్ జన జాతర సభ



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి): వెనుక పడ్డ నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మూలనపడ్డ 69 జీఓ ను కార్యరూపం కల్పించి 4000 కోట్ల రూపాయలను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మిగతా 12లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అరెస్టుకు వారెంట్**

హైదరాబాద్,మే10: తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్ కేసు'లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా

మిగతా 12లో..

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

**ఎదురుకాల్పుల్లో 10మంది మావోలు హతం**

రాయ్‌పుర్,మే10: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 10మంది మావోలు మావోయిస్టులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో

మిగతా 12లో..

# సిరిసిల్ల జిల్లాగా ఉండాలంటే వినోద్ గెలవాలి

అడ్డంపడి కొట్లాడేటోడు కావాలా వద్దా..!

గోదావరి జలాలు కాపాడాలన్నా.. నేతకార్మికులు బాగుపడాలన్నా

కరీంనగర్ నుంచి వినోద్‌ను ఎంపిగా గెలిపించాలి

- సిరిసిల్ల కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్
- బీజేపీ ఎజెండాలో పేదలు లేరు
- పెద్దపెద్ద గద్దలే వారి జాబితాలో ఉన్నారు
- చేనేతపైనా జిఎస్టీ వేసి చంపారు
- చేనేతలను ఆదుకున్న ఘనత మాదే

సిరిసిల్ల కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్



రాజన్న సిరిసిల్ల ,మే10: రాజన్న సిరిసిల్ల జిల్లా ఉండాలంటే కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వినోద్‌కుమార్ గెలవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రేపు జిల్లా తీసేస్తా అంటే.. అడ్డం పడి కొట్లాడేటోడు.. యుద్ధం చేసేటోడు కావాలని తెలిపారు. మీరు నాకు బలమిస్తే.. సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది అని కేసీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాను కాపాడుకునేందుకు ఎంతకైనా ఉద్యమం చేద్దామని స్పష్టంచేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం నాడు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని సిరిసిల్ల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిరిసిల్ల పాత బస్టాండ్ దగ్గర కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లా కాపాడుకోవాలన్నా.. గోదావరి జలాలను కాపాడుకోవాలన్నా.. మన నేత కార్మికుల బతుకులు బాగుండాలన్నా.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒకనాడు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. బాధపట్టలేక పార్టీ నుంచి 50 లక్షలు తెచ్చి ట్రస్ట్ ఏర్పాటు చేశానని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కేటీఆర్ ఆధ్వర్యంలో అనేక స్కీమ్‌లు పెట్టుకున్నామని తెలిపారు. ' సిరిసిల్లకు ఒక

మిగతా 2లో..

# సంపాదకీయం

## అధికార పార్టీ జేబుసంస్థగా ఎన్నికల కమిషన్ !

రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా..లేనప్పుడు మరోలా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ను జేబు సంస్థగా మార్చుకుంటున్న తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ప్రస్తుతం మనదేశంలో ఎన్నికల వ్యవస్థ మేడిపండు చందంలా తయారయ్యింది. ఎన్నికల నిర్వహణ అన్నది ఓ ఫార్సులా తయారయ్యింది. డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ ఎన్నికల్లో గెలవడం ప్రజాస్వామ్యం కాదు. సామాన్యులు, మేధావులు, సమాజంలో పేరు ప్రతిష్టలు ఉన్న వారు ప్రజా ప్రతినిధులుగా గెలవడం సాధ్యం కావడంలేదు. రౌడీలు,గూండాలు,హంతకులు డబ్బులు వెదజల్లుతూ.. ఓట్లను కొనుగోలు చేస్తూ గెలుస్తున్నారు. దీంతో నిరంకుశ ప్రభుత్వం ఏర్పడి.. ఈసన్న స్వేచ్ఛను,సమగ్రతను దెబ్బతీస్తున్నా యి. ఎన్నికల కమిషన్ అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి. అది పక్షపాతంలేకుండా ఎన్నికలను నిర్వహిస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా ఉండాలి. అది నిర్వీర్యం అయితే అధికారంలో ఉన్న పార్టీలు స్వైర విహారం చేస్తాయి. ఎన్నికల సంఘం ఎంత నిజాయితీగా, నిర్భీతిగా, నిరంకుశంగా పనిచేస్తే మన వ్యవస్థ అంత పటిష్టంగా ఉండగలుగుతుంది. ఎన్నికల కమిషనర్ల నియామకాలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని రెండేళ్ల క్రితమే సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మనం గమనించవచ్చు. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండాలి. ఇప్పుడు కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదన్న నిబంధన కూడా ఉండాలి. గతంలో శేషన్ ఒక్కడే ఒంటిచేత్తో ఎన్నికల సంఘాన్ని నడిపారు. ఎన్నికల వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఉన్న చట్టాలతోనే ఆయన నిజాయితీతో ముందుకు సాగారు. దీంతో ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా సాగింది. ఆయన తరవాత అలాంటి ప్రయత్నాలు ఎక్కడా జరగడం లేదు. అంతెందుకు ఇప్పటికీ పటిష్టమైన ఓటరు కార్డు విధానం లేదు. పాన్ కార్డు, ఆధార్ కార్డు పటిష్టంగా ఉ న్నప్పుడు ఓటరు కార్డు ఎందుకు ఉండకూడదన్న ఆలోచన ఇసి చేయడం లేదు. ఇటీవల కాలంలో భారత ఎన్నికల కమిషన్ తీసుకున్న కొన్ని చర్యలు, అనుసరించిన వైఖరులు...వివాదాస్పదం అయ్యాయి. స్వేచ్ఛగా,సక్రమంగా ఎన్నికలు నిర్వహించే పర్యవేక్షణ కొరవడింది. నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు. గత కొన్నేళ్లుగా, ముఖ్యంగా మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గానే ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని కనిపిస్తోందన్న విమర్శలు బలపడ్డాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలు అనుసరించి ఎన్నికల సంఘానికి మరింత బలోపేతం చేయాలి. స్వతంత్రంగా నడిచే సంస్థగా చేయాలి. ఎవరు కూడా వేలు పెట్టకుండా చేయాలి. తప్పుచేస్తే ప్రధాన మంత్రిపై సైతం చర్యలు తీసుకునేంత సత్తా ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశానికి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తుల ఎంపిక అవసరమని కూడా పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థ సరికాదని, కొలీజియం లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం విధుల పైనా ధర్మాసనం లోతుగానే చర్చించింది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వచ్చాయనుకుందాం. సిఇసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సిఇసి బలహీనంగా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోలేరు కదా అని ధర్మాసనం పేర్కొంది. సిఇసి ఉన్నత స్థానం రాజకీయ ప్రభావానికి లోనుకాకుండా ఉ ండాలని కూడా అభిప్రాయపడింది. అంటే స్వతంత్రంగా ఉండాలి. కాని అలా జరగడం లేదు. సుప్రీం సిజెఐ సభ్యుడిగా ఉండాలన్న సూచనను కేంద్రం పక్కన పెట్టింది. అందువల్ల ఇది పూర్తిగా వ్యవస్థ విచ్ఛిన్నం కిందకే వస్తుందని కూడా గమనించ వచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టు కోవాలనుకుంటోంది. పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం తమ అనుకూల విషయాల్లో తమకు 'యస్' అంటూ తలూపే వ్యక్తినే సిఇసిగా నియమిస్తోంది. అందువల్ల అది స్వతంత్ర సంస్థ ఎలా అవుతుందని గుర్తించాలి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నియామకం కోసం నమ్మదగిన పక్రియ అవసరం. ఆ నియామకం కోసం ఏర్పాటు చేసే కమిటీలో సిజెఐను కూడా సభ్యుడిగా చేర్చాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడినా మోదీ ప్రభుత్వం తిరస్కరించింది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో అనేకచోట్ల నుంచి ఫుంఖానుపుంఖాలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా చర్యలు మాత్రం కొంతమేరకే తీసుకుంటున్నారు. అందుకే ఎన్నికల కమిషన్లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండాలి. ఇప్పుడు ఇసి కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదు. పార్లమెంటుకు అవసరమైతే కొత్త సభ్యులుగా వీరిని రాజకీయ పార్టీలు నామినేట్ చేయరాదు. ఇలా కఠిన నిబంధనలతో జవాబుదారీగా ఉండే విధంగా కమిషనర్లను ఎంపిక చేయాల్సి ఉంది. అవినీతిమయంగా ఎన్నికల ప్రక్రియ సాగుతున్న వేళ సంస్కరణలు అవసరమే.

# సిరిసిల్ల జిల్లాగా ఉండాలంటే వినోద్ గెలవాలి

మొదటిపేజీ తరువాయి..

టెక్స్‌టైల్ పార్క్ కావాలంటే నరేంద్ర మోదీ ఇవ్వలేదు.. అయినా సరే రాష్ట్రం చేతిలో ఉన్నంతలో బతుకమ్మ చీరలు, రంజాన్ గిఫ్ట్‌లు, స్కూల్ యూనిఫాం కాంట్రాక్టులు ఇచ్చి కాపాడుకున్నాం. కనీసం నెలకు 15వేలు, 20వేలు జీతం వచ్చే పరిస్థితి తెచ్చుకున్నాం. కానీ ఈనాడు వచ్చిన ఈ సర్కార్ అన్నింటిని బంద్ పెడతుంది.' అని తెలిపారు. పాత బకాయిలు ఇవ్వడం లేదని.. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా రంజాన్ తోఫా అందలేదని చెబుతున్నారని అన్నారు. పేదలకు బట్టలు దొరుకుతాయని, చేనేత కార్మికులకు పని దొరుకుతుందని ఈ కార్యక్రమాన్ని పెట్టామని తెలిపారు. దాన్ని ఈ సర్కార్ ఎందుకు బంద్ పెట్టిందనేది ఆలోచించాలని సూచించారు. గుడ్డిగా ఓట్లు వేయడం కాదు.. ఎవరో చెబితే ఓట్లు వేయడం కాదు.. మన బతుకేంది.. మన ఆగమేందనేది ఆలోచన చేయాలని సూచించారు. రైతుబంధు ఇవ్వడానికే వెనుకాడిన ఈ ప్రభుత్వం ధాన్యం కూడా కొంటలేదని కేసీఆర్ అన్నారు. కల్లాల్లో ధాన్యం తడిసి పోతుందన్నారు. వడ్లు తడిసిపోతుంటే కొనే దిక్కులేదని చెప్పారు. అందుకే ఆవేశంతో కాకుండా ఆలోచించి పార్లమెంటులో మనతో కొట్లాడే వ్యక్తి వినోద్‌కుమార్‌కు ఓటేయాలని సూచించారు. వినోద్‌తో పాటు చాలామంది గెలవబోతున్నారని కేసీఆర్ తెలిపారు. ఎంపీ సీట్లలో మనదే మెజారిటీ అని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో నెంబర్‌వన్ మెజారిటీ ఇచ్చి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు.

ఆనాడు తెలంగాణను కాంగ్రెస్ అవమానిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేశానని.. అప్పుడు మీరే 2.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఉద్యమ గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఈ కీలక సమయంలో ఈ కరీంనగర్ గడ్డ.. తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని.. గులాబీ జెండా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. బ్రహ్మాండమైన మెజార్టీతో వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా ఉండాలంటే ఇక్కడ వినోద్‌కుమార్ గెలవాలని స్పష్టం చేశారు. బండి సంజయ్‌కు వినోద్‌కుమార్‌కు ఏదైనా పోలిక ఉందా.. ఆయన మాట్లాడితే ఏమైనా అర్థం అవుతుందా అనికేసీఆర్ ప్రశ్నించారు. బండి సంజయ్ మాట్లాడేది ఏం భాషా.. హిందీనా? ఇంగ్లీషా? తెలుగా? అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ పార్లమెంటు కోసం వినోద్‌కుమార్ అనేక కార్యక్రమాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పార్లమెంటులో కొట్లాడారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం 2001 నుంచి తనతో పాటు ఉన్నారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు కుటుంబం నుంచి అరచేతిలో వైకుంఠం చూపించి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేసీఆర్ అన్నారు. మహిళలకు రూ.2500, రైతులకు 2 లక్షల రుణమాఫీ.. ఇలా ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. ఒకే ఒక్క మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ పెట్టారు.. దాంతో బస్సుల్లో ఆడవాళ్లు సర్కాస్ చేసినట్టు తన్నుకుంటున్నారని. ఆటో డ్రైవర్లు అన్నమో రామచంద్రా అని ఏడుస్తున్నారని తెలిపారు. మొత్తం రైతాంగాన్ని కాంగ్రెస్ వంచించిందని కేసీఆర్ అన్నారు. రైతుబంధు రాలేదు.. నీళ్లు రాలేదు.. కరెంటు రాలేదు.. మరమగ్గాలు మూలపడే పరిస్థితి, చేనేత కార్మికులు చచ్చిపోయే పరిస్థితి.. ఇలా ఎవర్నీ ఆదుకున్న పరిస్థితి లేదని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల్లో కాంగ్రెస్ ఏదీ అమలు చేయలేదని తెలిపారు. అందుకే అందరూ కూడా ఆలోచించి ఓటేయాలి తప్ప ఆగమాగం వేయొద్దని సూచించారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు, పెద్దింటి అశోక్ వంటి రచయితలు, మేధావులు అందరూ ఆలోచించి ఓటేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏ ఒక్క హామీ అమలు చేయకుండా.. మళ్లీ ఓట్లు అడుగుతున్నారని కేసీఆర్ అన్నారు. ఇప్పుడు మళ్లీ వాళ్లకే ఓటేస్తే.. ఇష్టమొచ్చిన మాటలు చెప్పి ఏం చేయకున్నా మాకే ఓటేసింద్రు.. అని మొత్తం బంద్ చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇవాళ నరేంద్ర మోదీ వచ్చి గోదావరిని ఎత్తుకుని వెళ్తా అంటున్నాడని కేసీఆర్ తెలిపారు. గోదావరి నుంచి నీళ్లు తెచ్చి మానేరు నదిని సజీవ నదిగా చేసుకున్నామని.. దీంతో మిడ్ మానేరు కళకళలాడుతుండేదని.. కానీ ఇప్పుడు దాన్ని మొత్తం ఎండబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నది పోతే తెలంగాణకు నీళ్లు ఎలా రావాలి? మనం ఏవిధంగా బతకాలనేది ఆలోచించాలని ప్రజలకు సూచించారు. ఏం చేయకున్నా గాలి గత్తర ఓటేస్తేమంటే.. మన బతుకులు కూడా గావరగావర అవుతాయి తప్ప లాభం జరగదన్నారు. అందుకని వెర్రి ఆవేశం కాదు.. నినాదాలు చెప్పడం కాదు.. మంచిగా ఆలోచించి.. చర్చించి ఓటేయాలని కోరారు. బీజేపీ ఎజెండాలో పేదలు లేరు కానీ పెద్ద పెద్ద గద్దలు ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని కేసీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా.. దేవుని పేరు కూడా ఉండాలని వేములవాడ రాజన్న పేరును సిరిసిల్ల జిల్లాకు పెట్టుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఏ పార్టీలు ఏం చేశాయో మీకు అందరికీ బాగా తెలుసు. నిన్న ఈ వేములవాడకు ప్రధాని మోదీ వచ్చారు. ఆయన పక్కనే బండి సంజయ్ ఉన్నాడు. దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే ప్రధాని మోదీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ వేములవాడకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని



చెప్పారా..? అది కూడా లేదు. ఇరుకుగా ప్లేస్ ఉందని చెప్పి నేను అక్కడొచ్చి 35 ఎకరాలు ఇప్పించి అభివృద్ధి చేసే ప్రయత్నం చేశాను. బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోదీ ఇవ్వలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. ఇది చేనేతలు ఎక్కువగా నివసించే ప్రాంతం. గతంలో చేనేతల ఆత్మహత్యలు జరిగితే కన్నీళ్లు పెట్టుకున్నా.. బాధపడ్డాను. అనేక స్కీమ్స్ తెచ్చి బతుకమ్మ చీరలు, స్కూల్ డ్రస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఆర్డర్లుగా ఇచ్చి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాం. రూ. 372 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇవ్వమని అడిగితే నిరోధ్‌లు, పాపడలు అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి ఒక మాట అన్నాను. దాంతో నా మీద 48 గంటల నిషేధం పెట్టారు. చేనేత, పద్మశాలిలను అవమానించారని మాట్లాడితే నిషేధం పెట్టారు. దేశంలో తొలిసారి చేనేత మీద జీఎస్టీ వేసిన మొదటి ప్రధాని మోదీ. ఏ ప్రధాని కూడా చేనేతపై జీఎస్టీ విధించలేదు. కానీ మోదీ విధించారు. చేనేతలకు ఉన్న ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని స్కీమ్స్ రద్దు చేశారు మోదీ. చేనేత కార్మికులంటే లెక్కనే లేదు. బీజేపీ ఎజెండాలో పేదలు, కార్మికులు, రైతులు, ఆటో రిక్షా కార్మికులు ఉండనే ఉండరు. పెద్ద పెద్ద గద్దల ఎజెండా ఉంటది. అదానీ అంబానీ లాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్స్‌లు రద్దు చేస్తరు తప్ప పేదవాళ్లకు మంచి చేయలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. 2014లో నేను ప్రధానిగా గెలిచిన తర్వాత 15 లక్షలు ఇస్తానని చెప్పాడు. 15 లక్షలు కాదు.. పదిహేను రూపాయాలు కూడా రాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ రాలేదు. అచ్చేదిన్ రాలేదు. బేటీ పడావో బేటి బచావో వచ్చిందా..? జన్ ధన్ ఖాతా ఏమైనా జరిగిందా?? డబ్బాలో రాళు వేసి ఊపినట్టే కానీ ఏం జరగలేదు. ఎవరికి కూడా న్యాయం జరగలేదు. గొల్లకుర్మలకు గొర్రెలు ఇస్తుంటే అడ్డు పడ్డరు. మోదీ గెలిస్తే పెట్రోల్, డిజీల్ ధర 400 దాటుతది. మోసపోతే గోసపడుతాం.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రచారంలో వినోద్ కుమార్, కెటిఆర్ పాల్గొన్నారు.

## తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్

మొదటిపేజీ తరువాయి..

పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్ నాథ్ అలయాన్ని సందర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఆలయాన్ని సందర్శించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులు అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రిఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు. తన భార్య గీతా ధామితో కలిసి కేదార్‌నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వచ్చిన భక్తులకు సీఎం పుష్కర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులు సురక్షితంగా, సంతృప్తికరంగా ప్రయాణం సాగించాలని ఆయన ఆకాంక్షించారు, గత సంవత్సరాల్లో మాదిరిగానే ఈ కార్యక్రమం ఆనందం, ఉత్సాహంతో పూర్తవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, కేదార్‌నాథ్ ధామ్‌తో పాటు, యమునోత్రి ఆలయ పోర్టల్స్, యమునా నది పవిత్ర స్థలాన్ని కూడా భక్తుల కోసం తెరిచారు. గంగోత్రి ఆలయ తలుపులు మధ్యాహ్నం 12.20 గంటలకు తెరవనున్నారు అధికారులు. భూమిపై వైకుంఠంగా (విష్ణువు నివాసం) పరిగణించబడే బద్రీనాథ్ ధామ్ మే 12వ తేదీ ఉదయం 6 గంటలకు తెరుచుకోనుంది.

## ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్

మొదటిపేజీ తరువాయి..

ఖ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి తలచుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు పట్టదని అర్వింద్ చెప్పారు. వారిద్దరే ఇందుకు సమర్థులని అన్నారు. దేశం మొత్తం మీద కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉందని..అవి కుడా ఎక్కువ రోజులు ఉండవన్నారు. అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తొందరగా కూలిపోవాలని మొక్కి వెళ్ళి ఓటెయాలని ప్రజలను కోరారు. వేల్పూర్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ అరవింద్ పాల్గొన్నారు.. ఈ సంధర్భంగా అరవింద్. దేశంలో హిందు, ముస్లింలకి లొల్లి నడుస్తలేదని..ఇస్లాం, ఇస్లాం వ్యతిరేకులకి మధ్య లొల్లి నడుస్తుందన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఉగ్రవాద సంస్థలు లెటర్స్ రాస్తున్నాయని అర్వింద్ ఆరోపించారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో తాము రెండంకెల స్థానాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కవిత అక్రమాలు చేసి జైలుకు వెళ్లిందని, అలాంటి పరిస్థితి వస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు.

తెలంగాణలో తమ పార్టీకి ఇంత సానుకూలమైన ఎన్నికలను గతంలో తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, వాటిపై కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మడంలేదని అన్నారు. ఎన్నికల్లో భాజపాను, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడం, నిందలు వేయడం భారాస, కాంగ్రెస్‌లకు సాధారణమైపోయిందని విమర్శించారు. కేంద్రంలో సుస్థిర పాలన, స్థిరమైన ప్రభుత్వం, సమర్థ నాయకత్వంతో దేశం, తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రజలు కూడా ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపాను ఆశీర్వదించాలని కోరారు. కేందరం నిధులు ఇవ్వలేదని, ఏమిచ్చిందని అడగడం ఫ్యాషన్ అయిపోయిందని, అసెంబ్లీ ఎన్నికలప్పుడే తెలంగాణకు కేంద్రం ఏమి ఇచ్చిందో స్పష్టంగా వివరించామని అర్వింద్ అన్నారు. కేంద్రంతో సఖ్యతతో ఉంటా అని అన్న సీఎం రేవంత్ ఇప్పుడు ఓట్ల కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.లోక్‌సభలో మా పార్టీ ఎక్కువ సీట్లలో గెలుస్తుందని తెలుసుకుని సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై అభాండాలు వేస్తున్నారని అన్నారు. బట్ట కాల్చి మీదవేసే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సంతకంతో అప్పట్లో పత్రాలు ఇచ్చారు. ఓట్లు వేయించుకుని సీఎం రేవంత్‌రెడ్డి వాటిని మరచిపోయారు. ఆ అంశాలు కాకుండా వేరే అన్నింటి గురించి మాట్లాడుతున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రజలు తాను ఏం చెబితే అది వింటారని అనుకునేవారు. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లలో కేంద్రం రాష్ట్రంలో రూ.9 లక్షల కోట్లకు పైగా వ్యయం చేసింది. రామగుండం యూరియా ఫ్యాక్టరీ వచ్చింది. మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటైంది. రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభమైంది. సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ వచ్చింది. రక్షణ రంగంలో అనేక కొత్త యూనిట్‌లు వచ్చాయి. రూ.26 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్ వచ్చింది. 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్ వచ్చింది. రానున్న రోజుల్లో తెలంగాణకు ఏవి హక్కుగా రావాలో అవి తీసుకువస్తాం అన్నారు.

# రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

మొదటిపేజీ తరువాయి..

ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాంచ్ న్యాయ్, 25 గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చారు. కులగణన, జనగణన చేసి అందరికీ న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. కుల గణన చేశాక ఇంట్లో ఓ మహిళకి రూ.లక్ష నగదు జమ చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మూత పడటం ఖాయమని హెచ్చరించారు. బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతిస్తే ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని చెప్పుకొచ్చారు. మోదీ అబద్ధపు మాటలతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి టెంపోలు, ఆటోల్లో డబ్బులు వస్తే మోదీ, అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయనకు ధైర్యం ఉంటే అదానీ, అంబానీ మీద రైడ్స్ చేయించాలని సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానన్న మోదీ ప్రజలకు ఇచ్చారా అని ప్రశ్నించారు.



రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ ఇచ్చారా అని నిలదీశారు. ల్గ÷తుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చేశారా అని అడిగారు. మోదీ అబద్దాలు చెప్పే వారికి అబద్దాల నాయకుడుని విమర్శించారు. మోదీకి తెలంగాణలో ఒక్క సీటు వచ్చినా రాజ్యాంగం అభద్రతలో పడుతుందని హెచ్చరించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే పౌరుల ప్రాథమిక హక్కులు కోల్పోతారని అన్నారు. స్వాతంత్ర్యం కోసం వారింట్లో ఎవరూ ప్రాణ త్యాగం చేయలేదని.. కాంగ్రెస్ పార్టీ నాయకుల త్యాగం చేశారని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురాలేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికార్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు బీజేపీ భయపడుతోందన్నారు. ఓటమి భయంతోనే రాజకీయాల్లో మతాన్ని లాగుతున్నారని విమర్శించారు.



మంగళసూత్రాలు తీసుకోవడం అనేది దేశంలో ఎక్కడా జరగదన్నారు. బీజేపీ జనాన్నిభయపెట్టే కుట్ర చేస్తుంది.. ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తుంది. ప్రధాని స్థాయి వ్యక్తి ఇలా చేయడం దారుణమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారంటీలు అమలు చేస్తామని ఖర్గే చెప్పారు. మహాలక్ష్మీ స్కీం కింద ప్రతి మహిళకు ఖాతాలో ఏడాదికి లక్ష వేస్తాం. కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలు అమలు చేస్తాం. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం. ఉపాధి హామీ కూలి రూ.400 లకు పెంచుతాం. ఎవరికి ఏం కావాలో ఇస్తాం. సివిల్ సర్వీసు ఆఫీసుల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలు 27 శాతమే ఉన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది లేదని.. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఓడిపోయామనే బాధలోనే ప్రభుత్వం పడిపోతుందని కొందరు అంటున్నారని.. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు. జనాభా లెక్కలను మోదీ బయట పెట్టడం లేదని.. అవి బయటపెడితే అన్ని విషయాలూ బయటకు వస్తాయన్నారు. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు. జనాభా లెక్కలను మోదీ బయట పెట్టడం లేదని.. అవి బయటపెడితే అన్ని విషయాలూ బయటకు వస్తాయన్నారు. మోదీ హయాంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగడం లేదన్నారు. దేశాన్ని విడదీసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. మోదీ అబద్దాలపై అబద్దాలు చెబుతున్నాడన్నారు. తెలంగాణలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించింది. మేం కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నాం. బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టో గురించి మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పార్టీని తిట్టడంపైనే బీజేపీ ఫోకస్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ భయపడుతోంది కాబట్టే తిడుతున్నారు. మటన్, మందిర్, మంగళ సూత్రం లాంటి అంశాలనే మోదీ మాట్లాడుతున్నారు. అదానీ, అంబానీలపై ఈడీ, ఐటీ సంస్థల రైడింగ్ ఎందుకు జరపడం లేదు? యువకులకు ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టాం. తప్పకుండా చేస్తాం. షాం పిట్రోడా ఇప్పుడు మా పార్టీలో లేడు. మోదీ ప్రధాని పదవిలో ఉంటూ ఎప్పుడూ హుందాగా మాట్లాడలేదు. దేశాన్ని ఎవరూ విడదీయలేరు. ఓట్ల కోసం కొందరు దేశాన్ని విడదీసే ప్రయత్నం చేస్తున్నారు‘ అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఎం రేంవత్ రెడ్డితదితర మంత్రులు పాల్గొన్నారు.

## ఖైదీల పునరావాస సమస్యను పరిష్కరించండి

### బహిరంగ జైళ్లను ఏర్పాటుతో రద్దీకి పరిష్కారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే10: జైళ్లలో రద్దీని తగ్గించే పరిష్కారంపై సుప్రీంకోర్టు గురువారం పెద్ద వ్యాఖ్య చేసింది. దీంతో ఖైదీల పునరావాస సమస్యను కూడా పరిష్కరించవచ్చని కోర్టు పేర్కొంది.బహిరంగ జైళ్లను ఏర్పాటు చేయడం రద్దీకి పరిష్కారాలలో ఒకటని, ఖైదీల పునరావాస సమస్యను కూడా పరిష్కరించవచ్చని ఎస్సీ పేర్కొంది. సెమీ ఓపెన్ లేదా ఓపెన్ జైళ్లు ఖైదీలు పగటిపూట ప్రాంగణం వెలుపల పని చేయడానికి అనుమతిస్తాయి. వారికి జీవనోపాధిని సంపాదించడానికి.. సాయంత్రం తిరిగి రావడానికి సహాయపడతాయి. ఖైదీలను సమాజంతో కలిసిపోవడానికి.. బయట సాధారణ జీవితాన్ని గడపడానికి వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వారి మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఈ భావన తీసుకురాబడింది. జైళ్లు, ఖైదీలపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం దేశవ్యాప్తంగా ఓపెన్ జైళ్లను విస్తరించాలని కోరింది. జైళ్లలో రద్దీకి ఒక పరిష్కారం ఓపెన్ జైళ్లు లేదా క్యాంపులను ఏర్పాటు చేయడం. రాజస్థాన్‌లో ఓపెన్ జైలు పనిచేస్తోందని ధర్మాసనం పేర్కొంది. జైలు రద్దీతో పాటు ఖైదీలకు పునరావాసం కల్పించే అంశాన్ని కూడా ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున హాజరైన న్యాయవాది కోర్టుకు మాట్లాడుతూ.. ఓపెన్ జైళ్లపై అన్ని రాష్ట్రాల నుండి స్పందనలు కోరామని, వాటిలో 24 మంది స్పందించారని చెప్పారు.


**Format C-1**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Deva Sikhamani,** 12-41, Ameenpur, Sangareddy

Name of Political Party : **Dharma Samaj Party**

Name of Election : **Loksabha**

*Name of Constituency : **Zaheerabad-05**

I, **Deva Sikhamani . T** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. & dated | Status of case(s) | Section(s) Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | PDF Court, SRD | 711/22 | Appearance | 120B, 386, 448, 363, 324 342, 506 R/W 34 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL | Not Applicable | Not applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **Deva Sikhamani,** Zaheerabad-05 Loksabha Constituency

## మాతృ సంస్థకు వెళుతున్న ఎంపీటీసీ తుమ్మూరి కృష్ణారెడ్డి

సత్తుపల్లి మార్చి 10:(ప్రజా జ్యోతి) ఆర్ .సి.: మాతృ సంస్థ మా కుటుంబం.. మధ్యలో టిఆర్ఎస్ లో జాయిన్ అయి ఎంపిటిసి గా గెలిచి మళ్ళీ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో సేవలు



చేసేందుకు నా పదవికి రాజీనామా చేస్తున్నానని కిష్టాపురం నారాయణపురం చెందిన తుమ్మూరి కృష్ణారెడ్డి శుక్రవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు తాత మధుకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ లో సేవ చేసేందుకు పార్టీ మారుతున్నానని నారాయణపురం కిస్టాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడిన రామసహాయం రఘురామరెడ్డిని కొత్తగూడెంలోకలిసి మా మద్దతు మీకేనని తెలిపినారు.

## మద్ది రాంచందర్ కు ఘన నివాళి

మందమర్రి , మే 10(ప్రజాజ్యోతి) : ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం వ్యవస్థాపకుడు అమరుడు మద్ది రాంచందర్ వర్ధంతిని పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి



ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, రాష్ట్ర నాయకులు మేసినేని రాజన్న లు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్ముల బాపు, గంజి రాజన్న, రాజేశ్వరి, జిల్లా నాయకులు బైర్నేని లక్ష్మణ్, లౌడం రాజ్ కుమార్, గుండం రాజేష్, బద్ది శ్రీను, రెడ్డీ లక్ష్మణ్, భూమేశ్, బద్ది చిన్నయ్య, తులసి రామ్, కూన అర్జున్, భీమ్సేన్, అశోక్, మండల నాయకులు పల్ల దేవకి, ప్రదీప్, పృధ్వీ, ఉద్యోగ సంఘం నాయకులు రోడ్డ గోపాల్, శ్రీలేఖ, ఆలయ కమిటీ నాయకులు రమేష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్



మందమర్రి , మే 10(ప్రజాజ్యోతి) : డాక్టర్ అంబేద్కర్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా సలేంద్ర శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ అంబేద్కర్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ కరణం కిషన్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో స్నేహభావంతో అందరినీ కలుపుకొని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కరణం కిషన్ మాట్లాడుతూ.. బిజెపి మతతత్వ పార్టీ అని, మతతత్వ పార్టీతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. భారత రాజ్యాంగంపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ పార్లమెంట్ ఎలక్షన్ లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్, జాతీయ మాలల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజ మల్లయ్య పారయ్య మన్నే రంగా ఆవుల సుధీర్,నాగేశ్వరరావు,ఎంబి మోహన్,మహేష్, చల్ల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి ,మరియు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ జన్మదిన వేడుకలు

నిర్మల్ మే 10 ( ప్రజా జ్యోతి ) నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో శుక్రవారం



కేంద్ర మాజీ మంత్రి వర్యులు శ్రీ డా.వేణు గోపాలచారి మరియు మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. డీసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు వీరిద్దరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు సారంగపూర్ బుల్లోజి నర్సయ్య,మాజీ ఎఎంసి చైర్మన్ రాజ్ మహమ్మద్,సత్యపాల్ రెడ్డి,హాది తాజా మాజీ సర్పంచ్,కొట్టే శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# బిజెపికి ఎప్పుడు తలవంచం

**బిజెపిని ఎదుర్కొలేక రాహుల్ గాంధీ పారి పోయిండు**

**బిజెపిని గతంలో ఓడించింది భిఆర్ఎస్సే**

**ప్రజలకు అరచేతిలో స్వర్గం చూ పించి కాంగ్రెస్ అధికారంలోకి**

**బేవకూఫ్ కాంగ్రెస్ గాళ్లు బిజెపి, బీఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్ర చారం చేస్తున్నారు**

**నిర్మల్ జిల్లా ఉండాలంటే బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించండి**

**నిర్మల్, బైంసా రోడ్ షోలో బి ఆ ర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

ఆదిలాబాద్ బ్యూరో మే 9, (ప్రజా జ్యోతి) ఎంత కష్టమొచ్చినా సరే తా ము బిజెపి ముందు తల వంచ మని, పుట్టేది ఒకేసారి, చనిపో యేది ఒకేసారి అని ఎట్టి పరిస్థి తుల్లో కూడా మోడీకి భయపడి తలవంచేదే లేదని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధి లోని నిర్మల్, భైంసా లో గురు వారం రాత్రి జరిగిన రోడ్ షో లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని మా ట్లాడుతూ ఎంత కష్టమొచ్చినా సరే మేము బీజేపీ ముందు తల వంచేదే లేదని, పుట్టేది ఒక్కసా రే, చని పోయేది ఒక్కసారే అని ఎట్టి పరిస్థితుల్లో మోడీకి భయ పడి తలవంచమని అన్నారు.

బేవకూఫ్ కాంగ్రెస్ గాళ్లు బీజేపీ, బీ ఆర్ఎస్ ఒక్కటని ప్రచారం చేస్తున్నారని,నిజంగా బీజేపీతో దోస్తీ ఉంటే మా చెల్లెలు కవిత గత 50 రోజులుగా జైల్లో ఉండే దా అని ప్రశ్నించారు. పార్లమెం ట్ ఎన్నికలు కదా? ఎందుకు బీఆర్ఎస్ ను గెలిపించాలని కొందరు అడుగుతున్నారని, కా నీ 2014, 2018 రాష్ట్రంలో బీ జేపీ ని ఓడించింది బీఆర్ ఎస్సే అని, 2014, 2019 లో లోక్ సభ ఎన్నికల్లో కూడా బీజేపీని ఓడించింది బీఆర్ఎస్సే అని అన్నారు. 2023 లో కూడా బీజేపీ తీస్ మార్ ఖాన్ లను ఓడించింది కూడా బీఆర్ఎస్సే నని, బీజేపీని ఎదుర్కోలేక రాహుల్ గాంధీ పారిపోయిండ ని, కేసీఆర్ మాత్రమే బీజేపీని ఎదుర్కొన్నారని అన్నారు. 201 4 లో నమో వచ్చాడని, నమో అంటే నరేంద్రమోడీ కాదని, న మ్మించి మోసం చేసే వ్యక్తి అని అన్నారు.నల్లధనం తెస్తా, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం, రైతు ల ఆదాయం డబుల్ చేస్తాం, బుల్లెట్ రైళ్లు, ఇళ్లు లేనోళ్లకు ఇళ్లు, ప్రతి ఇంటికి నల్లా ఇస్తా మని అన్నారని,మరి కాలాధన్ ఏదీ మోడీ అంటే తెల్లమొఖం వేస్తున్నాడని విమర్శించారు. గత ఐదేళ్లలో



బీజేపీ ఎంపీ ఈ ప్రాంతానికి ఏం చేసిందని మళ్లీ వాళ్లకు ఓటేద్దామా? అని అ న్నారు. ఏమైనా అంటే గుడికట్టి నం అని బీజేపోళ్లు అంటారని,

గుడి కట్టినందుకే ఓటు వేయా లంటే కేసీఆర్ కట్టలేదా యాదా ద్రి గుడి, గుడి మాత్రమే కాదు తెలంగాణ లో ఆధునిక దేవాల యాలైన ప్రాజెక్ట్ లు కూడా క ట్టిండని అన్నారు.ఎస్సారెస్పీ కి కూడా పునరుజ్జీవం చేసిందే కేసీఆర్ అని అన్నారు. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసుడు గొప్ప పని కాదు అని, తాము కూడా రాజకీయాలు చేయాలంటే అనేక ఉన్నాయని పేర్కొన్నారు. పదేళ్లలో యువత మనసులో విషం నింపటం త ప్ప మోడీ ఏం పీకిండు? అని దుయ్యబట్టారు.ఏమన్నా అంటే మతం, హిందూ-ముస్లిం ఇదే పంచాయితీ అని అన్నారు. మైనార్టీలు ఒక్కసారి ఆలోచిం చాలని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే కచ్చితంగా అది బీజేపీకే వెళ్తుం దని అన్నారు.రిజర్వేషన్లు రద్దు చేస్తానని, రాజ్యాంగాన్ని రద్దు చే స్తా అని మోడీ అంటున్నారని ఆ దమ్ము, ధైర్యం వారికి ఉందా అని సవాల్ విసిరారు.కాంగ్రెస్ ను నమ్మితే మోసపోతామని, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే చెప్పాం అని అన్నారు.కేసీఆర్ ఉన్నప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్ల ఉంది మన పరిస్థితి అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అరచే తిలో వైకుంఠం చూపించిండని, మోచేతికి బెల్లం పెట్టిండని అన్నారు. రైతు భరోసా, కౌలు రైతులు, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేస్తా అన్నాడు ఇంత వరకు చేయలేదని,డిసెంబర్ 9 కే రూ. 2 లక్షల రుణమాఫీ అ న్నాడు కానీ ఐదు నెలలు గడిచి నా రుణమాఫీ కాలేదని అన్నా రు.ఊళ్లల్లో కరెంట్ ఉంటుందా? కరెంట్ కావాల్నా, కాంగ్రెస్ కావా ల్నా అని అప్పుడే ఉ న్నామని స్పష్టం చేశారు. కొంతమంది కాంగ్రెస్ హామీలు నమ్మి వాళ్లకు ఓటు వేసి మోసపోయామని బాధపడుతున్నారని పేర్కొన్నా రు. మహిళలకు రూ 2500 వ చ్చినయా? తులం బంగారం వ చ్చిందా? అని ప్రజలను అడిగా రు. రేవంత్ రెడ్డి లక్షన్నర తులా ల బంగారం ఆడపిల్లలకు బాకీ ఉన్నాడని పేర్కొన్నారు. పెద్ద మనుషులు ఇద్దరికీ రూ. 4 వే లు ఇస్తా అన్నాడు. ఏమైనా వ చ్చాయా? అని ప్రజలను ప్రశ్నిం చారు. మనం ఇచ్చిన కరెంట్, నీళ్లు కూడా వారికి ఇచ్చుడు చే తనైతలేదని విమర్శించారు. ఒక్కసారి మోసపోతే మోసం చే సినవాడిది తప్పు, రెండోసారి మోసపోతే మనదే తప్పు అని ప్రజ లు గ్రహించాలని అన్నారు.ఊసరవెల్లి తరుచుగా రంగులు మారుస్తుందని, దాని మాదిరి గానే రేవంత్ రెడ్డి తేదీలు మారు స్తుందని విమర్శించారు. ఈ ముఖ్యమంత్రికి ఆలోచన లేద ని, తెలంగాణ పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని అన్నారు. ఫ్రీ బస్సు పెట్టిండు. మహిళలు కొట్టుకునే పరిస్థితి తెచ్చిండు అని, ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం చేసిండని విమర్శించారు. తెలంగాణ లో లంకె బిందెలు ఉన్నాయనుకు న్నా అని రేవంత్ రెడ్డి అంటు న్నాడని, లంకె బిందెల కోసం వెతికేది దొంగలు కదా? అని ఎద్దేవా చేశారు.మెడల పేగులు వేసుకుంటా అంటాడని, జేబుల కత్తెర పెట్టుకుంటా అంటాడని,ఇంత చిల్లరగాడు మన ముఖ్య మంత్రి కావటం మన ఖర్మ అని అన్నారు.ఈ ముఖ్యమంత్రితో నీళ్లు, కరెంట్ ఇచ్చుడు ఏదీ చే తకాదు అని, మొత్తం బోగస్ ముచ్చట్లు చెప్పి ఓట్లు వేయిం చుకున్నాడు అని ఒక్క హామీని కూడా నెరవేర్చడని అన్నారు.

పార్లమెంట్ నియోజకవర్గానికి ఒకటే జిల్లా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని,నిర్మల్ జిల్లా ఉండాలన్నా, ఆదిలాబాద్ అభి వృద్ధి చెందాలన్నా మళ్లీ బీఆర్ ఎస్ గెలవాలె నని, అన్నారు.

కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనుకునేటోళ్లకు ఒక ఉ పాయం చెబుతానని, మే 13 నాడు జరిగే ఎన్నికల లో తమకు 10- 12 ఎంపీలను అప్పగించాలని, ఆరు నెలల్లో కేసీఆర్ రాష్ట్ర రా జకీయాలను శాసిస్తారని అన్నా రు. మనతో పాటు పదేళ్లు మం త్రి పదవిలో ఉండే ఒకాయన. ఇప్పుడు వెళ్లి పోయిండని నిర్మ ల్ కు చెందిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ని ఉద్దేశించి అన్నారు. పార్టీ కష్టం లో ఉన్నప్పుడు మనతో ఉండే టోడే లీడర్ అని, పారిపోయేటో డు మనకు ఎందుకు? అని అన్నారు.మనల్ని విడిచిపెట్టి, సిగ్గు విడిచిపెట్టి పోయినోళ్లు మళ్లీ మన దగ్గరకే వస్తారని పేర్కొన్నారు. దండం పెట్టినా, ఏం చేసిన సరే వాళ్లను మళ్లీ పార్టీలోకి రానియ్యం అని స్ప ష్టం చేశారు. మీకు నిర్మల్ లో ఏం కోపం వచ్చిందో మమ్మల్ని ఓడించారని ఐకే రెడ్డి ని ఉద్దే శించి అన్నారు. మరి బీజేపీని గెలిపిస్తే ఏం చేశారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కు అభివృద్ధి చే యటం చేతకాదని విమర్శించా రు. మే 13 న జరిగే లోక్ సభ ఎ న్నికల్లో ఆదిలాబాద్ ప్రజలు ఆత్రం సక్కు కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నిర్మల్ జిల్లా పరిషత్ చైర్మన్, నాయకులు రమాదేవి రామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## కాంగ్రెస్ పార్టీనీ,ఇంద్రకరణ్ రెడ్డినీ విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు బిఆర్ఎస్ పార్టీకి లేదు

నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, న్యాయవాది శ్రీమతి అల్లూరి కృష్ణవేణీ

నిర్మల్ మే 10(ప్రజాజ్యోతి) కేటీఆర్ మీరు ఇంద్రకరణ్ రెడ్డికి కష్ట కాలములో పదవి ఇవ్వలేదు. ఇంద్రకరణ్ రెడ్డి ,కొనప్ప లు బి ఎస్ పి నుంచి వారి సొంత పలుకుబ డి పై ఎన్నికయితే వారిని బోట బోటి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మీ నాయన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడానికి మీరు కష్టకాలంలో ఉన్నప్పుడు మీఅవసరం కోసం మీరు మీ పార్టీ లోకి ఇంద్రకరణ్ రెడ్డి,కోనప్ప లను తీసుకొని మీ అవసరాల కోసం ఇంద్రకరణ్ రెడ్డి కి మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే మీ పార్టీనీ కాంగ్రెస్ పార్టీలో (విలీనం) కలిపివేస్తాను అని అన్న మీ నాన్న , ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తాను అన్న మీ బావ హరీష్ రావు తెలంగాణ ఇస్తే మాకు రాజకీయాలతో పనిలేదు టిఆర్ఎస్ పార్టీ నే రద్దు చేస్తామన్న మీరు తెలంగాణ ప్రదాత ,తల్లి లాంటి సోనియా గాంధీ నే మోసం చేసిన మీకు ఇంద్రకరణ్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదు.



ఇంద్రకరణ్ రెడ్డి కష్ట కాలములో కేంద్రములో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నడవడానికి మద్దతు తెలిపిన వ్యక్తి ఇంద్రకరణ్ రెడ్డినీ కాంగ్రెస్ పార్టీలోకి రావద్దని ఏ కాంగ్రెస్ నాయకులు చెప్పలేదు. ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు అయినవారికి టికెట్లు ఇవ్వకుండా ఎందరో ఉ ద్యమకారులతో కోట్లాది రూపాయల డబ్బులు పెట్టించి ఎన్నికల సమయంలో డబ్బులు తీసుకొని జోకర్ లకు, బ్రోకర్ లకు మరియు వసూల్ రాజాలకు టికెట్ అమ్ముకొని తెలంగాణ ఉ ద్యమకారులకు,కాంగ్రెస్ పార్టీకి మోసం చేసిన నీకు నీ కుటుంబానికి ఇంద్రకరణ్ రెడ్డినీ,కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే నైతిక హక్కు లేదు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే ప్రతి కార్యకర్తలతో నాయకులతో ప్రజా సేవ చేయించే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది .

## మామడ మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేసిన డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు.

నిర్మల్ మే 10 ( ప్రజా జ్యోతి ) పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రోజు మామడ మండలం పరిమండల్ , పోన్కల్ ,పోతారం, కమల్కోట్ ,బందల ఖానాపూర్





,గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పరిమండల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలసి వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని ఆత్రం సుగుణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆత్రం సుగుణ ఒక పేదింటి మహిళ అని, ఒక ప్రశ్నించే గొంతు అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలిస్తే ఇచ్చిన ప్రతి హామీ అమలు అవుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు గాను ఐదు గ్యారంటీలను అమలు చేసిన విషయం గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ మూడవ రోజే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచామని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. ఉపాది హామీ పథకం కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని ,కాంగ్రెస్ పార్టీ కేంద్రం లో ఏర్పడితే 400 రూపాయలు ఇస్తామని అన్నారు.బిజెపి ప్రభుత్వం మళ్లి వస్తే రాజ్యాంగం తీసివేస్తారని అన్నారు. ఎన్నికలకు మరో రెండు రోజుల సమయం ఉందని కార్యకర్తలు అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆత్రం సుగుణ హస్తం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు తో పాటు మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ అమృత జైసింగ్, జెడ్పిటీసి సోనియా సంతోష్ ,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.వి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, సల్కం శేఖర్ , మంగు లింగన్న, కలగిరి గంగారెడ్డి, రెడ్డి నర్సారెడ్డి ,అజామ్ ,ఉ మేష్,లింగారెడ్డి, షరీఫ్, బాపయ్య, రఫీ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ అడవి ప్రాంతంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నిర్మల్ మే 10 ( ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా లోని కడెం మండలం లో గల నచ్చన ఎల్లాపూర్ దట్టమైన అడవి ప్రాంతంలో ఉపాధి హామీ కార్మికుల చెంతకు చేరుకొని వారితో ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క ను చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన అనంతరం ఉపాధి హామీ కార్మికులకు అండగా ఉంటానని బార్ కౌన్సిల్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది. కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు అల్లూరి మల్లారెడ్డి అన్నారు. బిజెపి మరియు టిఆర్ఎస్ అబద్ధాలు ప్రజలను మోసం చేసే పార్టీలు వీరిని నమ్మవద్దు కుల మతాలలో చిచ్చు పెట్టి రాజకీయం చేస్తున్నటువంటి పార్టీలను చిత్తుగా ఓడించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల రిజర్వేషన్లు అంశంపై కార్మిక కర్షక విద్యార్థి మేధావులు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వ్యాపారవేత్త సత్యనారాయణ. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 13 న పోలింగ్ సందర్భంగా వేతనంతో కూడిన సెలవు

రిటర్నింగ్ అధికారి రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి):




ఈ నెల 13 న పార్లమెంటు ఎ న్నికల పోలింగ్ జరగనున్న సం దర్భంగా ఓటర్లు తమ ఓటు హ క్కును వినియోగించు కునేందు కు వీలుగా ప్రభుత్వం వేతనం తో కూడిన సెలవు దినంగా ప్రక టించిందని అదిలాబాద్ పార్ల మెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా శుక్ర వారం తెలిపారు.సోమవారం 13న జరగనున్న పోలింగ్ సం దర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రభు త్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు ది నంగా ప్రకటించారని, ఓటర్లు ఈ సెలవు రోజున తమ ఓటు హక్కును వినియోగించు కోవా లని కలెక్టర్ తెలిపారు.

## భైంసాలో కేటీఆర్ పై జరిగిన దా డి బిజెపి కాంగ్రెస్ నాయకుల కుట్ర

ఆదిలాబాద్ బ్యూరో మే 9, (ప్రజా జ్యోతి) బారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై భైంసా లో జరిగిన దాడి బిజెపి, కాంగ్రెస్ పార్టీ



నాయకులు పన్నిన కుట్ర అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ ఆరోపించారు. గురువారం రాత్రి పైసలు జరిగిన రోడ్ షోలో కొందరు హనుమాన్ భక్తులు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన తె లియ జేస్తూనే కేటీఆర్ వాహ నం పై రాళ్లు, టమాటాలు ఉల్లి గడ్డలు విసిరారు. దీంతో కేటీఆ ర్ అంగరక్షకుడి తోపాటు పలు వురికి గాయాలయ్యాయి. కొద్ది సేపు అక్కడ ఉద్రిక్తత వాతావ రణం నెలకొంది.

దీంతో వెంటనే పోలీసులు స్పందించి అల్లరి మూకలను చెదరగొట్టారు. శుక్ర వారం తలమడుగు మండలం లోని కజ్జర్ల గ్రామ సర్పంచ్ వెంక టమ్మ కిరణ్ నూతనంగా ఏర్పా టు చేసిన శ్రీ వెంకటేశ్వర సీడ్స్ షాపును బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకి వెళ్లి తమ అభ్యర్థి ఆ త్రం సక్కు కి కారు గుర్తుకు ఓటే సి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మీడియాతో మాట్లాడుతూ కజ్జర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించ డం ఆనందమని అన్నారు. గు రువారం రాత్రి పార్టీ వర్కింగ్ ప్రె సిడెంట్ కేటీఆర్ భైంసా రోడ్ షో లో మాట్లాడుతుండగా కొందరు బిజెపి నాయకులు చేసిన దాడి ని తీవ్రంగా ఖండించారు. ప్రజా స్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరికీ ఓటు అడిగే హక్కు ఉందని, ప్ర చారానికి వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్ పై దాడి సమంజసం కాదని, కాంగ్రెస్, బిజెపి నాయ కులు ఇద్దరు కలిసి ఆడుతున్న ఆటలే ఈ దాడులు అని అన్నా రు. ప్రజలు అందరు ఇలాంటి చేష్టలను గమనిస్తున్నారని, కే సీఆర్ లేకపోతే తెలంగాణ రా ష్ట్రం వచ్చేదా అని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్ వెంటఉంటార ని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొ న్నారు.

## కార్పోరేట్ అనుకూల బీజేపి నీ ఓడించండి

ఇండియా కూటమి అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి నీ గెలిపించండి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే10: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామంలో ఇండియా కూటమీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించాలని సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఇంటింటి ప్రచారం



చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాకముందు నేను ఒక బీసీ బిడ్డను చాయి వాలను పేదల కష్టమేందో నాకు తెలుసు నన్ను ప్రధానమంత్రి చేస్తే ఈ దేశంలో ఉన్న పేదలకు కూలీలకు నల్ల కుబేర్ల యొక్క నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానని హామీ ఇచ్చి అదే మోదీ అధికారంలోకి వచ్చాక పేదల మీధ మాత్రం ధరల భారాలు మోపుతూ పెద్దలకు మాత్రం లక్షల కోట్లు రుణాలు మాఫీ చేశారని దుయ్యబట్టారు.కాబట్టి పేదలకు వ్యతిరేకంగా ఉన్నటువంటి మోడీని గద్దెద్ధించాలని కోరారు.ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నీ గెలిపించాలని అన్నారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు అంజప్ప, భాస్కర్ రెడ్డి, కె గోవిందు,రాములు, సత్తి, బి రాము, కాంగ్రెస్ నాయకులు గోవిందు, బసంత్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి,వేంకటప్ప, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మడి మద్దూరు మండల బిఆర్ఎస్ నాయకులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే10: నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూర్,కొత్తపల్లి మండలాలకు చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు ఆరు గ్యారంటీల పతకాలకు ఆకర్షితులై



మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప,కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ అనిత చెన్నయ్య ఆధ్వర్యంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి,సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మహబూబ్ నగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లావంశీచందర్ రెడ్డి,ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.

## 12,13 తేదీల్లో పత్రికా ప్రకటనలపై ముందస్తు అనుమతి తప్పనిసరి : జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 10 : ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున,అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల12,



13వ, తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బి.యం.సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ రాజకీయ పక్షాలు,అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు.లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో)ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

## మహబూబ్ నగర్ అభివృద్ధి లో మీరు భాగం పంచుకోండి

మహబూబ్ నగర్ మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ అభివృద్ధి లో మీరు భాగం పంచుకోండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే




యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గౌడ ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పాలమూరు భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు మీ తీర్పు వల్ల రేవంత్ రెడ్డి గౌరవం తో పాటు మన భావితరాలకు బంగారు బాటలు వేసిన వాళ్ళం అవుతాం అని ఆయన చెప్పారు. ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు నాకు మరో రెండు పార్టీల అభ్యర్థులకు మధ్య జరిగే ఎన్నికలు కావని, ఈ ఎన్నికలు మన పాలమూరు కు అభివృద్ధి ఫలాలను అందించే ఎన్నికలు అని, ఎన్నాళ్ల నిరీక్షణ ఫలమోఅని అన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మీ యొక్క ఆర్థిక పరిస్థితిని పెంచేందుకు మీకు అండగా ఉంటానని, మీ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి : సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్ జైవన్షి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 10 : ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్ జైవన్షి అన్నారు.ఈనెల13న పోలింగ్ సందర్భంగా జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శుక్రవారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి సంతోష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తో కలిసి పరిశీలించారు.ఇప్పటికే సెక్టోరియల్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి పోలింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాలతో పాటు,అవగాహన కల్పించడం జరిగినందున ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా విధులు నిర్వహించేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి సకాలంలో అందజేసి రూట్ల వారీగా పోలింగ్ బూత్ లకు చేరుకునేలా చూడాలన్నారు.జిల్లా ఎన్నికల అధికారి సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం అక్కడి స్ట్రాంగ్ రూములను, పోలింగ్ సిబ్బందికి అందజేసే మెటీరియల్ ను అధికారులు పరిశీలించారు.అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉ



న్నత పాఠశాలలో గల 228, 229, 230 పోలింగ్ బూత్లను అధికారులు పరిశీలించారు.

## ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ మాత్రమే ప్రాధాన్యత ఇచ్చింది

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రాధాన్యత



ఇచ్చిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కేంద్రంలోని తూర్పు కమాన్ వద్ద ఉన్న జామియా మసీద్ వద్ద శుక్ర వారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల సంక్షేమం మరిచిందని, ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. మసీదుల్లో పనిచేసే ఇమామ్ మౌసమ్ లకి ఇచ్చే గౌరవేతనాలు ఇవ్వడం లేదని వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి అయిన మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ముస్లిం పిల్లలు చదువుకునేందుకు గాను తెలంగాణలోనే అత్యధికంగా మైనారిటీ గురుకులాలు తీసుకురావడంతో పాటు సొంత పాఠశాల భవనల నిర్మాణం కోసం రూ.128 కోట్ల తీసుకువచ్చానన్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం హజ్ హౌస్ నిర్మాణాకి రూ . కోటి నిధులు తీసుకువచ్చానని, జిల్లా కేంద్రంలో చనిపోతే పూడ్చేందుకు స్థలం లేదంటే తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జిల్లా కేంద్రంలో నాలుగు ప్రాంతాలలో స్మశాన వాటికలకు స్థలం కేటాయించడంతో పాటు వసతులు కల్పించేందుకు నిధులు ఇచ్చినట్టు చెప్పారు. మసీదుల అభివృద్ధితో పాటు దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ...!

గ్రామాలలో ప్రజలకు పట్టడం అన్నం పెట్టేందుకు ఈ పథకానికి శ్రీకారం

ప్రతి ఒక్క నిరుపేదలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్

ప్రజా శ్రేయస్సు కోసం హర్నిశలు శ్రమిస్తుంది ప్రజా ప్రభుత్వం ..

కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి,మే 10(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రజల కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని,వారికి జీవనోపాధిని కల్పించేందుకు,పట్టడం అన్నం పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి ఎనలేనిదని కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల సమన్వయ కర్త తూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను ఆప్యాయతగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కూలీలతో కాసేపు కూర్చొని కూలీలతో కాసేపు కూర్చొని మాటామంతి తో ముచ్చటించారు.ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకలను అడిగి తెలుసుకున్నారు.రేపు జరిగే పార్లమెంటు ఎన్నికలపై అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా మల్లు రవిని బంపర్ మెజార్టీతో గెలిపించి పార్లమెంటు పంపించాలని, మల్లు రవి గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని వారికి వివరించారు. ఆయన వెంట ఎంపీపీ రాఘు ప్రసాద్, సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వెల్టూర్ శ్రీనివాస్ రెడ్డి, మంగంపల్లి తుడి



ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, రాధాకృష్ణ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలకు మాదిగలకు టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేసిన కాంగ్రెస్

యువత,విద్యార్థి భవిష్యత్తు బాగుండాలంటే ఆర్.ఎస్.ప్రవీణ్ ను గెలిపించాలి

మాజి మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే10(ప్రజా జ్యోతి): చట్టసభలకు మాదిగలకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని..యువత,విద్యార్థి భవిష్యత్తు బాగుండాలంటే ఆర్.ఎస్.ప్రవీణ్ ను గెలిపించాలని మాజి మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోపాల్ పేట మండలం ఎదుట్ల,ఏదుల,చెన్నారం గ్రామాల్లో ప్రవీణ్ కుమార్



కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు నిరంజన్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు.అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్ లలో మాట్లాడుతూ 80లక్షల జనాభా ఉన్న మాదిగలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించలేదని అన్నారు.మన కష్ట సుఖాలు తెలిసిన ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆయనను గెలిపిస్తే నాకు తోడుగా ఉండి నియోజక వర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటారని అన్నారు.10లక్షల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ప్రవీణ్ కుమార్ దని.. హరిజన, గిరిజన,బడుగు బలహీనవర్గాలకు, మైనార్టీలకు సేవ చేస్తారని అందుకే కేసీఆర్ దీవించిన ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

## దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎగ్జిట్ పోల్ పై నిషేధం

మే, 11 సాయంత్రం 6-00 గంటల నుండి ఒపినియన్ పోల్ పై నిషేధం

జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 10(ప్రజా జ్యోతి): భారత దేశంలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు కొన్నిచోట్ల అసెంబ్లీ బై పోల్ పూర్తి అయ్యే వరకు మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను




నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి. తేజస్ నంద్ లాల్ పవర్ ప్రకటనలో తెలిపారు.4వ విడతలో తెలంగాణ రాష్ట్రంలో మే, 13 న 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి బైపోల్ నిర్వహించడం జరుగుతుంది.మిగిలిన మరో మూడు విడతల ఎన్నికలు జూన్ 1 సాయంత్రం 6.00 గంటలకు ముగుస్తుందని అందువల్ల జూన్1 సాయంత్రం 6.30 గంటల వరకు అన్ని మీడియా వ్యవస్థలు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేదించినట్లు తెలిపారు.48 గంటల నుండి అనగా మే, 11 సాయంత్రం 6 గంటల నుండి ఆర్.పి యాక్ట్ 1951 ప్రకారం ఒపినియన్ పోల్ పై కూడా నిషేధం ఉంటుందని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పకుండా పాటించాలని తెలియజేశారు.

## పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి:రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారం నిలిపివేయాలి

పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

లివల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలి

లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే10: లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని,మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియ జేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు.ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు.పోలింగ్ రోజు,పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎం.సి.ఎం.సి.కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి




చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని,వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలీ లలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంచాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలు,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు,రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా,దివ్యాంగుల,మోడల్,యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు.పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు.ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించాలని,రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అశోక్ కుమార్ అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గారిమా నరుల ఆర్. డి. ఓ.అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నయా దందాకు రేషన్ డీలర్లు స్వీకారం..

- పేదల కడుపు కొడుతున్న రేషన్ డీలర్లు
- బియ్యానికి బదులుగా సబ్బులు,సర్ఫులు,చక్కెర,ఉప్పు ఇస్తున్న పరిస్థితి
- మరికొంతమంది బియ్యానికి బదులుగా డబ్బులు పంపిణీ
- డీలర్లకు కొంత మంది అధికారుల అండ
- తహసీల్దార్ లేక అక్రమ మామ్ముల్లకు అలవాటు పడ్డ క్రింది స్థాయి ఉద్యోగులు




ఇనుగుర్తి మే10(ప్రజా జ్యోతి): మండలంలోని కొంత మంది రేషన్ డీలర్ల అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని ఇవ్వవలసిన రేషన్ డీలర్లే బరితెగించి మరి దందా చేస్తున్నారు. బియ్యం పంపిణీ చేయవలసిన రేషన్ డీలర్లే తిరిగి బియ్యాన్ని కొంటు తిరిగి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు.అంతే కాకుండా బియ్యానికి బదులుగా సరుపు,సబ్బులు,చక్కెర, ఉప్పు ఇస్తున్న పరిస్థితి నెలకొంది.

**లబ్దిదారులకు ఇవ్వకుండా...**

నిరుపేదలకు ఉచితంగా పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యాన్ని లబ్దిదారుల నుండి తంబు పెట్టించుకొని బియ్యం ఇవ్వకుండా ఏడు రూపాయల చొప్పున ఖరీదు చేసుకొని డీలర్లే బియ్యం కొంటున్నారు.రాత్రి పూట ఎవరికి తెలువకుండా గుట్టు చప్పుడు కాకుండా బియ్యాన్ని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.మరి కొందరు డీలర్లు తక్కువ ధరకు చెందినటువంటి సబ్బులు,సర్ఫులు, ఉప్పు లబ్దిదారులకు అంటగడుతున్నారు.

**రేషన్ డీలర్లకు అధికారుల అండ...**

రేషన్ డీలర్లకు అధికారుల అండ ఉందా అంటే ఔను అనక తప్పదు. మండల కేంద్రములో తహసీల్దార్ లేకపోవడంతో క్రింది స్థాయి ఉద్యోగులు మామ్ములకు అలవాటు పడ్డారంటూ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.పేదల కడుపు నింపవలసిన రేషన్ బియ్యం డీలర్ ఇంటి గడప దాటడం లేదు. అదే బియ్యం తిరిగి లారీలు ఎక్కి మిల్లర్లకు చేరుతుంది. పేద వాడికి అందవలసిన బియ్యం పక్కదారి పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే చర్చ కొనసాగింది. ఇప్పటికైన ఉన్నత అధికారులు అక్రమాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటారో లేదో చూద్దాం..

## కీర్తి బాయి పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి బ్యూరో మే 10 (ప్రజా జ్యోతి):** మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో మహా ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి కీర్తి బాయి గురువారం రోజు సాయంత్రం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అయన మాట్లాడుతూ కీర్తి బాయి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటనీ పార్టీ కోసం ఎనలేని కృషి చేసారనీ కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకురాలుని కోల్పోయిందనీ ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుతున్నామని ఆయన అన్నారు.

## రసాయన శాస్త్రంలో రాజ్ కుమార్‌కు డాక్టరేట్



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** మారు మూల ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డ రసాయన శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరిచి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించడంతో డాక్టరేట్ అందుకున్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధి వీర్లపల్లికి చెందిన నగావత్ రాజ్ కుమార్ ప్రాథమిక, ఉన్నత విద్యను స్థానికంగా పూర్తి చేశారు.ఇటీవల రసాయ న శాస్త్ర విభాగంలో డిజైన్ అండ్ సింథసిస్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ స్క్రీ నింగ్ అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించడంతో హైదరా బాద్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ రాజ్ కుమార్ కు డాక్టరేట్ ప్రకటిం చారు. ప్రొఫెసర్ నరసింహస్వామి పర్యవేక్షణలో రాజ్ కుమార్ పరిశో ధన పూర్తి చేశారు ప్రస్తుతం హైదరాబాదులో ప్రముఖ సంస్థలో రసాయ న శాస్త్ర విభాగం శాస్త్రవేత్తగా రాజ్ కుమార్ పనిచేస్తున్నారు.గ్రామీణ ప్రాంతం నుండి డాక్టరేట్ సాధించేవరకు ఎదిగిన రాజ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

## కడియంను కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు



**తొర్రూరు, మే 10 ( ప్రజా జ్యోతి):** తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం హనుమకొండలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి సహకరించాలని కోరుతూ కడియం కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రిటైర్ ఉద్యోగుల సంఘం నాయకులు కడియం శ్రీహరిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో తొర్రూర్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఇట్టె సోమారెడ్డి అసోసియేట్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ యాకుబ్, సహాయ కార్యదర్శి డి వీరభద్రం, సలహాదారులు మాసిరెడ్డి, బాల్నే రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలిస్తేనే ఢిల్లీలో తెలంగాణ ఆత్మగౌరవం నిలబడుతుంది



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:** లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే ఢిల్లీలో తెలంగాణ ఆత్మగౌరవం నిలబడుతుందని బీఆర్ఎస్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి.. బీఆర్ఎస్ కు పట్టం కట్టి..తెలంగాణ వాదాన్ని ఢిల్లీలో వినిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు చిలువేరు సుమన్, ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజు, యూత్ అధ్యక్షులు మ్యాదరి రాజు, నాయకులు అన్నమనేని బాపురావు, సూరినేని భాస్కర్ రావు, కత్తి ప్రభాకర్, ఇంజపెల్లి రాజయ్య, మ్యాదరి దానయ్య, లోకుల బోయిన స్వామి, వైనాల స్వామి, భాల్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

- మోదీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు
- ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు



**మొగులపల్లి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:** ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు ఆరోపించారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛ వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారన్నారు. మేడిగడ్డ కుంగితే కేసీఆర్ బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసనల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. మోదీ తన ఎన్నికల ప్రసంగంలో హిందువులు, ముస్లింలు వేరు..హిందువులు, క్రిస్టియన్లు వేరు అనే విధంగా దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తాం..అంబేద్కర్ వాదాన్ని, సిద్ధాంతాల్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఈ లోక్ సభ ఎన్నికలు దేశానికి పరీక్ష సమయం లాంటివని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా బిజెపి మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో..సమగ్ర అభివృద్ధి చేసిన కార్యక్రమాలేమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసినవేనని తెలిపారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల చొప్పున 10 సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలను ఎక్కడిచ్చారని.. ఎవరికిచ్చారని ప్రశ్నించారు. దేశాన్ని ఆదానీ, అంబానీకి తాకట్టు పెట్టారని..పేదల పొట్ట కొట్టి ఆదానీ, అంబానీలా పొట్ట నింపారని, తెలంగాణ ఏర్పాటుకు మోదీ పూర్తిగా వ్యతిరేకి అని అన్నారు.

## బలరాం నాయక్‌ని అధిక మెజారిటీతో గెలిపిద్దాం



- సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు

**వాజేడు, ప్రజాజ్యోతి:** సిపిఐ, కాంగ్రెస్ పార్టీల పొత్తులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ బీజెపి చేస్తున్న మతోన్మాద ప్రచారాలను తిప్పి కొట్టాలని, చేసిన హామీలను అమలు పరచకుండా మభ్యపెడుతుందని, బీజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని మభ్యపెట్టిందని, మూడు నల్ల చట్టాలను అమలు పరచి వాటివల్ల అనేక రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్న బీజెపి ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లను తొలగిస్తాం అనేది ఎంతవరకు కరెక్ట్ అని ఆయన అన్నారు. ఇండియా కూటమి ఏర్పడినందున లౌకిక ప్రజాస్వామ్యం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని, ప్రధాన శత్రువు మతోన్మాద బీజెపి పార్టీని ఓడ కొట్టాలని ఇండియా కూటమి ముందుకు సాగుతుందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలలో కొన్ని అమలవుతున్న మరి కొన్ని పూర్తి స్థాయిలో అమలు పరచడానికి సన్నాహాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆచంటి ప్రసాద్, బట్టి సంతోష్, శ్రీను, రాంబాబు, రమేష్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల బైకు ర్యాలీ

**శాయంపేట మే 10 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేయాలని భారీ బైక్ ర్యాలీ చేస్తూ ప్రచారం చేశారు. మండల కేంద్రం నుండి కొత్తగట్టు సింగారం మందార పేట గట్ల కనపర్తి సూరంపేట గోవిందపూర్ పెద్దకోడపాక గ్రామాలలో నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్ జిల్లా నాయకులు బగ్గి రమేష్ నిమ్మల మహేందర్ జిల్లా యువజన నాయకుడు బేరుగు రాకేష్ పొడిశెట్టి గణేష్ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ కొత్తగట్టు సాయి పల్లెబోయిన సారయ్య మారపల్లి సదానందం గోవిందపూర్ మాజీ సర్పంచ్ బై రీ శ్రీను మార్క సుదర్శన్ అడెపు ప్రభాకర్ నమిత అరికెళ్ల విజయ్ పొడిసెట్టి శివ ఎండి ముస్తఫా దేవు వినయ్ కోకిల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రాత్రి బెల్ట్ షాపులకు బీర్ల తరలింపు

- వైన్స్ లో లేని బీర్లు బెల్ట్ షాపులలో ఎక్కడివి
- అక్రమ సంపాదనకు బరితెగించిన వైన్స్ యాజమాన్యం
- లిక్కర్ పై స్టికర్ వేసే అధికారం ఎవరిచ్చారు
- 150రూపాయల బీరు 250 రూపాయల అమ్మకానికి సూత్రదారి ఎవరు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎక్సైజ్ శాఖ
- మామూలు మత్తులో అధికారులు
- ప్రజా జ్యోతి ప్రతినిధి కెమెరాకు చిక్కిన వైన్స్ తతంగం




వైన్స్ షాపు నిర్వాహకులా..?

**ఇనుగుర్తి మే 10 (ప్రజా జ్యోతి):** మండలంలోని శ్రీ లక్ష్మీ వైన్స్ షాపు యాజమానులు కేసముద్రం వైన్స్ యాజమానులతో సిండికేట్ గా ఏర్పడి మద్యం సీసాలపై స్టిక్కర్లను వేసుకుంటూ అధిక ధరలకు బెల్ట్ షాపులకు అమ్ముకుంటున్నారు.రాష్ట్రమంత బీర్ల కొరత ఉన్న విషయం అందరికి తెలిసిందే కాని సిండికేట్ గా ఏర్పడిన యాజమానులు ఇనుగుర్తి మారుమూలన ఉండటంతో ఎవరికి అనుమానం రాకుండా,గుట్టుచప్పుడు కాకుండా,అర్ధరాత్రి పూట లక్ష్మి వైన్స్ నుంచి చుట్టూ ప్రక్కల గ్రామాల బెల్ట్ షాపులకు,ఇతర మండలాలకు మద్యం తరిస్తున్నారునే చర్చ మండలంలో బహిరంగంగానే జరుగుతుండటంతో వైన్స్ షాపు పై మా ప్రజా జ్యోతి ప్రతినిధి నిఘా పెట్టగా వైన్స్ తతంగం మా ప్రతినిధి కెమెరాకు చిక్కింది...

**150 రూపాయల బీరు 250 రూపాయలకు అమ్మకం..**

సాధారణంగా వైన్స్ షాపులో బీర్లు 150రూపాయలకు లభిస్తుంది.కాని వైన్స్ యాజమానులు వైన్స్ లో అమ్మకుండా బీర్లు లేవు అని మందుబాలకు సమాధానం చెబుతున్నారు. 150రూపాయలకు అమ్మవలసిన బీరు 180రూపాయలకు బెల్ట్ షాపు నిర్వాహకులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.తిరిగి అదే బీరును బెల్ట్ షాపు నిర్వాహకులు 250 రూపాయలకు అమ్మడంతో మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పొద్దుందాంక లిక్కర్ దందా.. అర్ధ రాత్రి బీర్ల దందా..**

వైన్స్ షాపులో ఎమ్మార్పి ధరలకు మద్యం అమ్ముతారు.కాని సిండికేట్ గా ఏర్పడిన లక్ష్మి వైన్స్ యాజమానులు వైన్స్ లో ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి బాటిల్స్ పై స్టిక్కర్లు వేసుకుంటూ, బాటిల్ పై 20రూపాయలు అదనంగా వసూలు చేసుకుంటూ బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు.అంతే కాకుండా బీర్ల కొరతను ఆసరాగా చేసుకున్న వైన్స్ యాజమానులు అర్ధరాత్రి బెల్ట్ షాపులకు బీర్లను తరలిస్తూ ఎన్నికల సమయంలో అక్రమ సంపాదనకు బరితెగించారు

**బెల్ట్ షాపులపై రైడర్స్ ఎక్సైజ్ అధికారులా..**

మండలంలోని బెల్ట్ షాపులలో లక్ష్మి వైన్స్ లో కొనుగోలు చేసిన మద్యం అనగా బాటిల్ పై స్టికర్ లేని మద్యం బెల్ట్ షాపులలో ఉంటే వైన్స్ యాజమానులు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ వ్యక్తులు,బెల్ట్ షాపుల మీద రైడింగ్ చేసుకుంటూ బెల్ట్ షాపుల యాజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.చేసేదేమి లేక 20రూపాయలు అదనంగా చెల్లించి,ఆదే వైన్స్ లో మద్యం కొనవలసిన పరిస్థితి నెలకొంది

**ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..**

అర్ధరాత్రి బీర్లు బెల్ట్ షాపులకు తరలిస్తున్న తతంగం గత నెల రోజులుగా సాగుతుందని సంబంధిత అధికారులకు పలు సార్లు ఫిర్యాదులు చేసిన,సమాచారం అందించిన పట్టించుకోకపోవడంతో,మామ్ముల మత్తులో అధికారులు ఉన్నారనే చర్చ సాగుతోంది.ఇప్పటికైన ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్స్ షాపు యాజమానులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూద్దాం.

## బిజెపికి ఓటు అడిగే హక్కు లేదు

* బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి:** బీసీల గురించి ఆలో చించని బిజెపికి వారి ఓట్లు అడిగే హక్కు లేదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ ప్రధాని హ యాంలోనే బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రధా ని నరేంద్ర మోదీ అగ్రవర్ణ నాయకుల చేతిలో కీలుగు బొమ్మగా మారారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమి మేనిఫెస్టోలో కులగణన చేస్తామని పేర్కొందని, దీన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం కులగణనపై చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ప్రకటన పట్ల మహేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఇండియా కూటమికి పూర్తిగా మద్దతిస్తున్నామని, కాంగ్రెస్ గెలుపు కోసం బీసీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఆర్ మీల్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ



**హన్మకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** హన్మకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద ఎస్ఆర్ మెస్ యజమాని బొక్కశివభారత్ కుటుంబ సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం బాటసారులకు, ఆటో రిక్షా కార్మికులకు, బస్సులో వెళ్తున్న ప్రయాణికులకు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎండాకాలం ఎండవేడిమి నుండి బాటసారులు,ప్రయాణికులు కాస్త ఉపశమనం పొందేలా తమ వంతు బాధ్యతగా మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు.సుమారు 200 మంది ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివ భారత్ కుటుంబ సభ్యులు బొక్క రశ్విత,రిధన్, రిన్సిఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు తథ్యం



**కొత్తగూడ మే 10(ప్రజాజ్యోతి)** కొత్తగూడ మండలకేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనిబోయిన వేణు ఆధ్వర్యంలో సంతలో మాలోత్ కవిత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య నాయకులు ఎంపీటీసీ లు, సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు....

## ఆర్మీ బలగాలతో గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్

**శాయంపేట మే 10 ప్రజా జ్యోతి:** శుక్రవారం మండలంలోని గ్రామాలలో ఎసిపి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ రంజిత్ కుమార్ ఎస్సై ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 100 మంది బార్డర్ సెక్యూరిటీ ఆర్మీ బలగాలతో శాయంపేట,కొప్పుల గ్రామాలల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగాలని ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తూ ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని పోలీసు వారు తెలిపారు.



## కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

తుంగతుర్తి మే 10 (ప్రజా జ్యోతి)
ఈనెల 13వ తేదీన జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ



కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కార్డు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన చిలకల వెంకన్న మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, కోతి యాకయ్య, పరశురాం, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్: దాయం ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి మే 10 (ప్రజా జ్యోతి)
పేద ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని రామన్నగూడెం, దేవుని గుట్ట తండా గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేయక పోవడంతోనే బీఆర్ఎస్ ను ప్రజలు పక్కన పెట్టారని ఎద్దేవా చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆహార భద్రత, ఉపాధి హామీ, విద్య హక్కు వంటి చట్టాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డికి హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు కాల్ రాం, గుగులోతు భాస్కర్, పులుగుజ్జ యాకయ్య, భాష బోయిన వెంకన్న, ఎనగందుల మల్లేష్ నేత,బీక్కు సైదులు కృష్ణ, శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని

భువనగిరి,మే 10 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణం లోని శుక్రవారం నమాజ్ అనంతరం మసీదుల వద్ద భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని పార్లమెంట్ ఇంచార్జ్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో మసీదులకు వెళ్లి మైనారిటీ లను కలిసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జమాల్ మాట్లాడుతూ బీజేపీ అధికారం లో కి వస్తే మైనారిటీ ల రిజర్వేషన్ లు తొలగిస్తామని చెబుతుందని సీఏఏ,ఎన్ ఆర్ సి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని



అన్నారు. రాష్ట్రం లో ముస్లిం మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 6గ్యారంటీ లు అమలు అవుతున్నాయని కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రాగానే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కేంద్ర పథకాలు కూడా ప్రజలకు అందాలంటే మత తత్వ పార్టీ బీజేపీ బి ఆర్ ఎస్ ను ఓడించి భారీ మెజారిటీ తో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ కూర వెంకటేష్ శిరీష్ రెడ్డి, అవేస్ చిస్తీ,ఎండీ ఆబెద్ అలీ ఇస్తియాక్ అహ్మద్,ఎండీ వాహెద్,లాయిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్ గెలుపుకు అందరు కృషి చేయాలి

తుర్కపల్లి మండలం, మే 10 (ప్రజా జ్యోతి )
వీరారెడ్డిపల్లీ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కై ఆలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దగ్గర కు వెళ్లి కే సి ఆర్ ప్రభుత్వం చేసిన సేవను గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ఆమలు కానీ ఆరు దొంగా హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చి రాష్ట్ర ప్రజలను దోచుకతిటున్నారు అని వివరించి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, చెక్కల మల్లేశం, సంపత్, జంగీర్, వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే మన లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ కాకకు బి ఆర్ఎస్ ,బిజెపి... భస్మమే
### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి మే 10 (ప్రజా జ్యోతి)
పేద ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ మాత్రమేనని, కాంగ్రెస్ పార్టీ కాకకు టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బసవమేనని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ఫామ్ హౌస్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం మనందరి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్, జూనియర్ నాయకులు ఐకమత్యమేతో పనిచేసి భారీ మెజార్టీ తేవడానికి కృషి చేయాలని కోరారు. భువనగిరి బిజెపి సభలో అమిత్ షా కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను రెచ్చగొట్టడం సరియైనదేనా దీనికి పూర్తి సమాధానం అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజలంతా ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని కోరుతున్నారని, భావి ప్రధాని రాహుల్ గాంధీ కాబోతున్నట్లు పేర్కొన్నారు. బాబిఆర్ఎస్ బిజెపి మాయమాటను ప్రజలు నమ్మరని భువనగిరిలో బిజెపి మూడవ స్థానానికి పరిమితమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 తర్వాత రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ జరగనున్నట్లు ప్రతి పేదవాడికి



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు జరగనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సహాయం లోనే ఉపాధి హామీ పనులు ప్రవేశపెట్టినట్టు తెలిపారు. గడిచిన నాలుగు నెలల కాలంలో సుమారు 150 కోట్ల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో జరిగినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మూడో నెంబర్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వెలుగు పల్లి తాజా మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ టిపిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిరుమలప్రగడ రాహుల్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,ఓరుగంటి సత్యనారాయణ ,దాయం ఝాన్సీ రెడ్డి, బొంకూరి సుమన్, వెంకట నరసయ్య బొంకూరి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ:

### ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ
### బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే

## రైతుల ఖాతాలో జమైన రైతు భరోసా

తిరుమలగిరి మే 10 (ప్రజా జ్యోతి) :
భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురుతుందని భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంగల డానియల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే బోనగిరి పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు ఆగస్టు 15 తారీకు లోపు తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదని అన్నారు బిజెపి గత పది సంవత్సరాలుగా సెంట్రల్ లో అధికారంలో ఉన్న భువనగిరికి తెలంగాణకు చేసిందేమీ లేదని ఎన్నికల్లో ఎలాగైనా గెలవడానికి బిజెపి మతా రాజకీయం చేస్తుందని బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆయన అన్నారు అలాగే బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో జనాలు లేరని బిఆర్ఎస్ బిజెపి ఒకటైనని రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం కుదుర్చుకొని బిజెపి గెలుపు కోసం బిఆర్ఎస్ పనిచేస్తుందని టిఆర్ఎస్ బిజెపి ఎన్ని కుట్రలు పంనీన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును ఆపలేరని బోనగిరి ప్రజలు చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి బిఆర్ఎస్ ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన నమ్మే పరిస్థితిలో జనాలు లేరని ఎదేవ చేశారు బిజెపి ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో మభ్యపెడుతూ వారి నుండి ఓట్లను రాబట్టుకోవడం కోసం నీచ రాజకీయాలు చేస్తుందని ఇకనైనా బిజెపి పార్టీ నీచ రాజకీయాలు మానుకొని వారు భువనగిరి పార్లమెంటులో ఏమి అభివృద్ధి చేశారని ప్రజలు బిజెపికి ఎందుకు ఓట్లు చేయాలని రిజర్వేషన్లు రద్దు చేయడానికి ఓట్లు ఎయ్యాల అభివృద్ధి చేయనందుకు ఓట్లు వెయ్యాలా బిజెపికి ఎందుకు ఓట్లు వేయాలని అన్నారు అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం భువనగిరి పార్లమెంటులో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అందుకే ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కారును షెడ్డు పంపించారని ఇక కారు రోడ్డు ఎక్కే పరిస్థితులలో లేదని కేసుల నుండి కవితను తప్పించడానికి కేసీఆర్ బిజెపి గెలుపుకై పనిచేస్తున్నారని అందుకే నామమాత్రపు అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల పోటీలో నిలిపారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా కాలేదు అప్పుడే కాంగ్రెస్ పార్టీపై కేసీఆర్ విషయం కక్కుతున్నాడని తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడగానే దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల రైతు రుణమాఫీ భూమి ఇంటికో ఉద్యోగం రైతులకు ఉచిత ఎరువు నిరుద్యోగ భృతి కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య పథకాలు చేస్తా అని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేయలేదా అని అన్నారు ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా కాలేదు అప్పుడే కాంగ్రెస్ పథకాలపై విష ప్రచారం చేస్తున్నాడని అన్నారు బిజెపి బీఆర్ఎస్ ఒకటై కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంత అసత్య ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగర పోతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు లన్ని అమలు చేస్తుందని ఆగస్టు 15 లో రైతులకు మొత్తం రుణమాఫీ చేస్తుందని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు



రైతులకు రైతు భరోసా మహిళలకు 2500 ఇస్తుందని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షలు రైతులందరికీ రైతుబంధు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు 30 వేల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ వంటి పథకాలను అమలు చేసిందని అన్నారు

## క్యామ మల్లేష్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించండి

### -కొత్తగోల్ల కొండల్ యాదవ్ బిసి సంఘం నాయకులు

నాంపల్లి, మే10(ప్రజాజ్యోతి):
శుక్రవారం మండలంలోని బండ తిమ్మాపురం గ్రామంలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బీసీ బిడ్డ క్యామ మల్లేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోత్తగోల్ల



కొండలు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. వచ్చిన100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. గ్రామాలలో ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం సిపిఎం నాయకుడు జహంగీర్ ని గెలిపించాలి

### ఉపాధి కూలీలతో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు

సంస్థాన్ నారాయణపురం, మే 10, (ప్రజాజ్యోతి) :
ఎద ప్రజల కోసం పోరాడే భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు టి స్కైలాబ్ బాబు కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్, గుజ్జ్, పుట్టపాక తదితర గ్రామాలలో శుక్రవారం ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీల హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతున్నదన్నారు. పేద ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాల



వెళ్లకుండా ఉపాధి హామీ పథకం వచ్చిందన్నారు. ఈ పథకాన్ని తీసుకురావడం వెనక సిపిఎం పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. గత పది ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి అనేక కుట్రలు కుతంత్రాలు చేసిందన్నారు. బిజెపి చేసే కుట్రలను పసిగట్టి ఎప్పటికప్పుడు దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల వెంట సిపిఎం పార్టీ పోరాడుతూ వచ్చిందన్నారు. ఉపాధి కూలీ రేట్లలో పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీలు పనిచేసే ప్రాంతంలో తాగునీరు, టెంట్లు ,ప్రాథమిక చికిత్స కిట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని పోరాడింది సిపిఎం పార్టీ నేననే గుర్తు చేశారు. ఉపాధి పనులు చేస్తూ ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకునే విధంగా సిపిఎం పార్టీ పోరాడిందని వివరించారు. పేదలు ఉన్నంతవరకు సిపిఎం పార్టీ వారి కోసం పోరాటాలు చేస్తూనే ఉంటుందని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు గుంటోజు శ్రీనివాసాచారి, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ లో భారీ చేరికలు

తుంగతుర్తి మే 10 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల వేళ తుంగతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత ఒక్కరొక్కరుగా గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇటీవల వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిగి కాంగ్రెస్ గూటీకి చేరిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం మండల



పరిధిలోని బండ రామారం గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ రేగటి రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పాత...కొత్త అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని పోతూ కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి రామాంజి, రేగటి నరేష్, ఆకారపు ఎల్లయ్య, విద్యాసాగర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి చామలను గెలిపించాలని సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రచారం

భువనగిరి,మే 10 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలో ని 7 మరియు,18 వార్డ్ మెయిన్ రోడ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు,పలు వార్డు ల లో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్



అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెల్పించాలని గాంధీ భవన్ నుండి సేవాదళ్ వాలంటీర్లు మరియు భువనగిరి కి విచ్చేసి నాయకులు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తుందని ధీమా అన్నారు.అదే విధంగా మతతత్వ బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్ లను తొలగిస్తామని చెప్పడం పై మండి పడ్డారు.
దేశం లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ,ఎంపీఅభ్యర్థులతో పాటు భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.
ఈ కార్యక్రమం సేవాదళ్ జిల్లా కార్యదర్శి ఉబ్బపెల్లి ప్రమీలరేణుక.సుజాత.లక్ష్మి.భద్రమ్మ పొత్నాక్ ప్రమోద్ కుమార్.బర్రె జహంగీర్. కుక్కదువుసోమయ్య.సామల రవీందర్ కుత్తడి, వర లక్ష్మి కాళ్య స్వాతి ఎండీ వాజీద్.శిరీష.హీరకర్ శ్రీను, డాకూరి ప్రకాష్.సోమా రవీందర్ రెడ్డి.ఉమా రాణి.వర్రే నర్సింహా. వేషాల,రాజు అన్న పురాజేష్. ముళ్లానీ దేవరకొండ నర్సింహా చారి.తంబుఅశోక్.కాళ్య నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగి బిఆర్ఎస్ కు ప్రచారం

### ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపురం, మే 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండా గ్రామంలో గ్రామ పంచాయతీ ఉద్యోగి కొర్ర రఘు బిఆర్ఎస్ కు ఎన్నికల ప్రచారం చేస్తున్నాడనీ గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ లో ఉద్యోగిగా పనిచేస్తున్న కొర్ర రఘు గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నాడని, వినని వారిని బెదిరిస్తున్నాడని వారు ఫిర్యాదులో ఆరోపించారు. బిఆర్ఎస్ కు ఓటు వేయకుంటే మీ పెన్షన్లను, ఇతర పథకాలను తీసివేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కొర్ర రఘు పై చర్యలు తీసుకోవాలని



ఎంపీడీవోను గ్రామస్తులు కోరారు.

## జహీరాబాద్ పార్లమెంట్
# అభ్యర్థి బీబీ పాటిల్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
– అబ్రహాం మాదిగ





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** రాజకీయ లబ్ధి కోసం బిజెపి రిజర్వేషన్లు తొలగిస్తుందని అసత్య ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి మాటలను బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు నమ్మొద్దని, ముఖ్యమంత్రి స్థాయిలో దిగజారుడుతనం ప్రదర్శించి అబద్ధాలు ప్రచారం చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రేవంత్ రెడ్డిని మాదిగ ప్రజలు తరిమికొడతారని జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అబ్రహాం మాదిగ హెచ్చరించారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అబ్రహాం మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్రోహపు విధానాల వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఆ పార్టీని నమ్మడం లేదని అన్నారు. మాదిగలకు ఒక్క సీటు కేటాయించకుండా ద్రోహం చేయడం వల్ల కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు అని అన్నారు.అందువల్ల రిజర్వేషన్లను బిజేపీ తొలగిస్తుందని ప్రచారం చేస్తే బిసి, ఎస్సీ, ఎస్టీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి రాబట్టుకోవచ్చు అనే నీతిమాలిన ఆలోచనతో రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీల కోసం చేసినవి చెప్పుకోవడానికి రేవంత్ రెడ్డికి ఏమి లేవని అన్నారు. అసత్యాలు, అబద్ధాలు చెప్పే నీచ రాజకీయ స్థాయికి ముఖ్యమంత్రి దిగజారడం దుర్మార్గం అని అన్నారు. రిజర్వేషన్లకు, రాజ్యాంగానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదని అన్నారు. మోది గత పది ఏళ్ల పాలనలో రిజర్వేషన్లు లేని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాడే తప్ప రిజర్వేషన్ తొలగించే ప్రయత్నం ఏనాడు చేయలేదని అన్నారు.ఇప్పటికి రిజర్వేషన్ల అందని దళిత కులాల కోసం ఎస్సీ వర్గీకరణను ఆమోదించడం సాక్ష్యం అన్నారు.రిజర్వేషన్ల విధానాన్ని మరింత బలోపేతం చేశారే తప్ప బలహీనం చేసే ప్రయత్నం మోడీ ఏనాడు చేయలేదని అన్నారు. భూమి తలక్రిందులైనా రిజర్వేషన్లను తొలగించడం అసాధ్యం అని అన్నారు.నరేంద్ర మోడీ సారథ్యంలో రిజర్వేషన్లకు, రాజ్యాంగానికి వందకు వెయ్యి శాతం భద్రత ఉందని అన్నారు. పిట్టల దొరల మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని నమ్మొద్దని అన్నారు. విద్యా, ఉద్యోగ ,సంక్షేమ రాజకీయ రంగాల్లో తగిన న్యాయం జరగాలంటే బీబీ పాటిల్ ని మాదిగలు భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోదీ కి జహీరాబాద్ పార్లమెంట్ ను కానుకగా ఇవ్వాలని అన్నారు.

## కొనుగోలు కేంద్రాల నుండి
# వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేయాలి
– జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని తాత్పర్యం చేయకుండా వెంటనే లారీల నుండి అన్ లోడ్ చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు రైస్ మిల్లర్ల యజమానులను ఆదేశించారు. శుక్రవారం రాజంపేట, సదాశివనగర్ మండలంలోని పలు రైస్ మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉప తహసీల్ధార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు రైస్ మిల్లులలో లారీలు వేచి ఉండడాన్నీ గమనించి త్వరగా అన్ లోడ్ చేసుకొని కేంద్రాలకు త్రిప్పి పంపాలని, అక్కడ ధాన్యం తూకం వేసి తరలించడానికి లారీల కోసం వేసి చూస్తున్నారని మిల్లర్లను ఆదేశించగా గత రెండు రోజులుగా వర్షాలు కురిసినందువల్ల అన్ లోడింగ్ మందగించిందని, త్వరగా ధాన్యం దించుకొని ట్రక్ షీట్ జారీచేస్తామని హామీ ఇచ్చారు. మరో రెండు రోజులు తేలికపాటి వర్షాలు పడే అవకాశమున్నందున మిల్లర్లు హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని వడ్లు దించుకోవడంతో పాటు ధాన్యం నిలువలకు అవసరమైన స్థలాన్ని సర్దుబాటు చేసుకొని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్ ఓ సూచించారు. రాజంపేట మండలంలో సీతారామ బాయిల్డ్ రైస్ మిల్, శంకధార బాయిల్డ్ రైస్ మిల్, సదాశివనగర్ మండలం భూంపల్లి లోని శ్రీ లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులతో పాటు రాజంపేట లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ సందర్శించి తగు ఆదేశాలిచ్చారు.

## జిల్లా కేంద్రంలోని ఆర్య వైశ్య సభ్యులతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం
– కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం సభ్యులతో కలిసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు కలిసి పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు కోసం మనమందరము ఏకధాటిగా కృషి చేయాలని కోరారు వారి మాటకు ఆర్యవైశ్య సంఘ సభ్యులు సకానుకూలంగా స్పందించి గెలిపించు కుంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గంజ్ ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి రమణ గుప్తా, ప్రధాన కార్యదర్శి నంగునూరు వెంకటేశం గుప్తా, కోశాధికారి చీల వెంకట్రాజయ్య గుప్తా, మొగిలి పల్లి రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాటలు విని మోసపోవద్దు
– మండల జెడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే10** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని గోగుల్ తండా గ్రామంలో శుక్రవారం ఉపాధి కూలీలతో మండల జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు వివరిస్తూ ఇప్పటికే గత నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందని తదుపరి ఆగస్టు 15 వరకు 2లక్షల రుణమాఫీ కచ్చితంగా జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీ వేసి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కచ్చితంగా ఇల్లు వచ్చే విధంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని వివరిస్తూ చెప్పడం జరిగింది. ప్రతిపక్ష పార్టీలు రైతుబంధు రాదు, రైతు బీమా ఉండకపోవచ్చు, అనే అపోహలు ఎవరు కూడా ప్రజలు నమ్మకూడదు కచ్చితంగా రైతూ భంధు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా రైతు భరోసా, పెట్టుబడి సాయం, రైతు బీమా లాంటి సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగుతాయని తెలియజేశారు.

# గిరిజన బ్రతుకుల్లో వెలుగు నింపింది కేసీఆర్ ప్రభుత్వమే
– మాజీ జెడ్పీటీసీ పడిగల రాజేశ్వరరావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 10** తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రజల బ్రతుకుల్లో వెలుగు నింపింది కెసిఆర్ ప్రభుత్వమేనని మాజీ జెడ్పిటిసి భారాస సీనియర్ నాయకులు పడిగెల రాజేశ్వరరావు అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలంలోని పుర్యానాయక్ తండా సజ్జనాయక్ తండాల్లో శుక్రవారం ఉపాధి హామీ పనులు చేస్తున్న గిరిజనుల వద్దకు ప్రచారముకు వెళ్లిన సందర్భంగా వారితో చర్చించారు.రాష్ట్రంలో గిరిజనులకు స్వయం పరిపాలన కావాలని ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత బారాస ప్రభుత్వానిదేనని అన్నారు.అంతే కాకుండా నిత్యం భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసే గిరిజన రైతులకు ఫారెస్ట్ అధికారులకు పలుసార్లు ఘర్షణ జరిగిన విషయం విధితమే, గిరిజనుల బాధలను అర్థం చేసుకున్న కేసీఆర్ గిరిజనులకు పోడు పట్టాలు అందజేశారని అన్నారు.అంతే కాకుండా రాష్ట్రంలోనే అత్యధికంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పోడు భూములకు పట్టాలివ్వడం జరిగిందని, మిగతా లబ్ధిదారులకు కొంతమేర,అధికారుల నిర్లక్ష్యం వల్ల మరి కొంతమంది రైతులు మిగిలిపోయారని వారికి కూడా కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఉంటే అందజేసేవారని తెలిపారు. అంతేకాకుండా పోడు భూములకు రైతుబంధు డబ్బులు అందించింది కేసీఆర్ అన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పై సవతి ప్రేమ చూపిస్తూ ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప ఏనాడు గిరిజన గ్రామాలు గ అభివృద్ధి చెందాలని ప్రయత్నించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఓటుకు ఎంతో విలువ ఉందని దయచేసి అక్కలు అన్నలు ఒక్కసారి ఆలోచించి సరి అయిన నిర్ణయం తీసుకొని కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం సర్పంచ్ లతా రమేష్ మాట్లాడుతూ బారాస ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజన తండాలకు ఎన్నో నిధులు వచ్చాయని జాజాల సురేందర్ ఆధ్వర్యంలో దేవాలయాల దగ్గర పాఠశాల దగ్గర మూడు బోర్లు వేయడం జరిగిందని, అంతేకాకుండా 50 లక్షలతో సీసీ రోడ్డు మురికి కాలువలు నిర్మాణం చేయడం జరిగిందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ భారాస నాయకులు ఉత్తునూర్ పాల కేంద్రం అధ్యక్షుడు నరేందర్ రావు లచ్చిరాం నాయక్ బాప్యనాయక్ చక్రు నాయక్ నాగార్జున నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్
# మొదటి సంవత్సర ప్రవేశానికి షెడ్యూల్ విడుదల



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** తెలంగాణ మోడల్ స్కూల్స్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి షెడ్యూల్ విడుదల అయిందని సదాశివ నగర్ మండల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భానుమతి తెలిపారు 2023-24లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 31 మే వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు తెలంగాణ మోడల్ స్కూల్లో చేరడానికి ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్ సైట్ స్కూల్ లింకు ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న తరువాత దరఖాస్తుదారులు దరఖాస్తు పేపర్లు మోడల్ స్కూల్లో ఇవ్వాలని అన్నారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓటు హక్కును వినియోగించుకుందాం..!
– ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐఎస్ఆర్డి)



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 10** స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామారెడ్డి మండల కేంద్రంలో భైరవ గ్రామ సంఘా మహిళ అధ్యక్షులకు గ్రామ సంఘం సమావేశంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏ పి యమ్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరూ తన ఓటును ప్రలోభలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి, ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుందని పోలింగ్ రోజు గ్రామంలో 100 శాతం ఓటు హక్కు వినియోగించుకునేల ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఐ.ఎస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ..!ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుదం వంటిది ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతీ పౌరుడికి ఓటు హక్కు ఎంతో కీలకం ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక, భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటువేయాలి చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంబాలు యువత విద్యార్థులు,ప్రజలు ఓటరు మహాశయులు ఓటింగ్ రోజు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. భావి భారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర ఓటర్లు చైతన్యవంతులు అయి ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం అందరం పాలుపంచుకోవాలని తెలిపారు.అనంతరం ఓటరు ప్రతిజ్ఞ..! ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఆర్.డి సిబ్బంది వాదుల ప్రవీణ్ రెడ్డి, శివాజీ రావు, సీసీ ప్రతాప్, గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు
– లింగాయత్ ధర్మ సృష్టికర్త మహాత్మా బసవేశ్వరుడు
– వీరశైవ సాంప్రదాయాన్ని మహోజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన మహా గొప్ప భక్తుడు
– స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషిచేసిన అభ్యుదయ వాది
– వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మే 10 (ప్రజా జ్యోతి)** మండలంలోని చిట్యాల గ్రామంలో శుక్రవారం ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో జరిపారు. వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు మాట్లాడుతూ... క్రీస్తు శకం 1134 దశాబ్దంలో ఆనంద ధామ సంవత్సరంలో నేటి కర్ణాటక బీజాపూర్ జిల్లా బాగేవాడి గ్రామంలో మహాత్మా బసవేశ్వరుడు జన్మించాడని తెలిపారు. ఆయన ఆనాడే స్త్రీ పురుష అసమాన తనలు , బాల్య వివాహాలు , సతి సహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆనాడే కృషి చేశాడని తెలిపారు. కుల మత వర్గ బేధం లేకుండా అందరూ శివుని దీక్ష పొందవచ్చు అని తెలిపారని వివరించారు. మనుషులంతా ఒక్కటే అని కులాలు ఉప కులాలు లేవని మహాత్మ బసవేశ్వరుడు తెలిపారని వివరించారు. 891 మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలో భాగంగా చిట్యాల గ్రామంలో ఘనంగా బసవేశ్వరుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేసి, పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ప్రసాదాలు పంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కంది శేఖర్, ఉపాధ్యక్షులు శంభాల రమేష్, క్యాషియర్ శంబాల భాస్కర్, ఎంపీటీసీ శంబల రాజమణి రవీందర్, సాంగేపు మురళి, సంగెపూ,రాజం,మాసుల ఆంజనేయులు , మాసుల రమేష్,పత్తి రమేష్, శంబల భాస్కర్, శంబల మైపాల్, మసుల సంగరాజు ,మాసుల శ్రీనివాస్ ,మసుల భాస్కర్, చెంబల భూపతి, శంబల వీరమల్లు, జంగం గుండప్ప, మటం శివప్రసాద్, పత్తి గంగాధర్, శంభాలా నిఖిల్, పత్తి గుండయ్య, సూరమ్ స్వామి, సంగీపు శేఖర్, శంబల ఉమేష్,మసుల రవి,మసుల పాపయ్య,వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ
# కామారెడ్డి పర్యటనలో స్వల్ప మార్పులు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** ప్రియాంక గాంధీ సభలో స్వల్ప మార్పులు 11-5-2024 మధ్యాహ్నం 3:00 గంటలకు కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రోడ్ షో ప్రారంభం సిరిసిల్ల రోడ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి జయప్రకాష్ నారాయణ విగ్రహం సుభాష్ రోడ్ నందు కార్నర్ మీటింగ్ కలదు అందులో ప్రియాంక గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొంటారు.

# జోరుగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రచారం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 10** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం గడపగడపకు ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు పడిగల శ్రీనివాస్, ఇస్సాయిపేట్ రాజులు, కుమ్మరి రాములు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పోతునూరి ప్రసాద్, కాసర్ల రాజేందర్, మోశంపల్లి రాజేందర్, హబీబ్, హనుమల్ రాజయ్య, ఇస్సాయిపేట్ బైరయ్య, ఆరుగొండ ప్రసాద్, పూసల శివ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతో తృప్తి
– ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి సామాజిక సేవ చేయడంలోనే తృప్తి ఉంటుందని మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకూరి బ్రహ్మానం దరెడ్డి అన్నారు. అక్షయ తృతీయ సందర్భంగా శుక్రవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 300కు పైగా ప్రజలకు అన్నదానం చేశారు. గత 10 సంవత్సరాల నుండి అన్నదానం చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మినుకూరి ప్రవంతి రెడ్డి ,మినుకూరి మనోహర్ రెడ్డి ,నీల వెంకటి ,ఇందూరి శశాంక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

**నాగిరెడ్డిపేట మే 10(ప్రజా జ్యోతి)** నాగిరెడ్డిపేట మండలంలో మండల కేంద్రంతో పాటు బంజారా,నాగిరెడ్డిపేట,అక్కంపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ఉపాధి కూలీలతో ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు.అదేవిధంగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే పనుల గురించి, కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే జహీరాబాద్ అభివృద్ధి సాధ్యమవుతుందని పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు నగేష్ ,మన్నే వెంకటి, హైమద్, నాయకులు సాయాగౌడ్, రాజు, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో టిఎస్ ఎస్ సీసీ డిసి మాజీ చేర్మెన్ వై.నరోత్తం

**ఝరాసంఘం, మే 10( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలోని రాగోజి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఝరాసంఘం గ్రామం డి.రాచయ్య స్వామి కుమారుని వివాహానికి,మరియు పస్తాపూర్ గ్రామం డి.డి.ఎస్.కాలనిలో జరిగిన పండరీ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో టిఎస్ ఎస్ సీసీ డిసి మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొ ని నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, జి.నర్సింలు, మహ్మద్ లి యాఖత్ అలీ, శేట్కార్ రాజ శేఖర్, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యువ నేత

* చింతల్ గట్టు శివరాజ్, వార్డు సభ్యులు మిత్ర బృందం



**ఝరాసంగం, మే 10( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండలం లో కొల్లూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కె ఎం ఆర్ యువ సేన కన్వీనర్ చింతల్ గట్టు శివరాజ్ శుక్రవారం ఝరా సంగం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ సమక్షంలో బి ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హన్మంత్ రావు పాటిల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన తో పాటు సుమారు 30 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఇట్టి కార్యక్రమములో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నందు పాటిల్, శ్రీకాంత్ పాటిల్, డప్పూరు సంగమేష్, వీరన్న పాటిల్, సంగన్న పాటిల్, శేరి సంగమేష్ తధితరులు పాల్గొన్నారు.


## ఘనంగా 891వ బసవ జయంతి మహోత్సవాలు



**ఝరాసంగం, మే 10( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల కేంద్రంలో 891వ బసవ జయంతి మహోత్సవ బసవేశ్వర విగ్రహాన్ని పూలమాలలు వేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ బసవేశ్వరుని అడుగు జాడలో నడవాలని బసవలింగ సమాజాన్ని విజ్ఞప్తి చేశారు. ఆయన జీవిత కాలంలో రాసిన రాతలు ఆలోచనలు నిలుస్తున్నాయని తత్వవేత్త కవి భక్తి ఉద్యమానికి ఊపిరి పోసిన ఆధ్యాత్మిక వేత తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహనను వ్యాపింప చేశాడు లింగ వివక్షను నిరాసించాడు. ఎన్నెన్నో విషయాలను ఉన్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో గాలప్ప పటేల్ జగదీష్ పటేల్ బి నాగన్న సర్ జి మల్లన్న పటేల్ ఎంపి శ్రీనివాస్ పటేల్ సుజన్ పటేల్ కె విద్యాసాగర్ ఎ చిన్నా మరియు రుద్రయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం...

- మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీళ్ల మధును భారీ మెజారిటీతో గెలిపించాలి.. నూకల రాజు యాదవ్



**మనోహరాబాద్, మే 10 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ ఈవీఎం ప్యాడ్ తో ఇంటింటికి తిరుగుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని నూకల రాజు యాదవ్ తెలిపారు. బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలో నెరవేర్చలేని హామీలతో ప్రచారం చేస్తున్నారు. సోమవారం ఉదయాన్నే పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చాకలి సత్యనారాయణ, చిన్ని కృష్ణ, ఎల్మ రాజు, తొడి ప్రభాకర్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలుపుకునే పార్టీకి ఓటేయండి

**అల్లాదుర్గం మే 10 (ప్రజాజ్యోతి):**అల్లాదుర్గం ప్రజలకు సేవ చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలకు ఇచ్చే ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని మందాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల్లో 5 ఇప్పటికే అమలు చేశామని, పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపి టి సి దుర్గయ్య, మాజీ ఎం పి టీ సి సంగమేష్ ,మాజీ ఉప సర్పంచ్ రాం రెడ్డి,సూర్యకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విశ్వగురువు, మహాత్మా బసవేశ్వరుడి 891వ జయంతి వేడుకలు

* ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్, మే 10( ప్రజా జ్యోతి న్యూస్ )** శుక్రవారం నాడు బసవ జయంతి సందర్భంగా అనుభవ్ మండపంలో పూలమాల అర్పించి అనంతరం లింగయ్యత్ సమాజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ ని ప్రారంభించిన శాసన సభ్యులు కొణింటి మాణిక్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, డిఆర్ యుసీసీ మెంబెర్ షైక్ ఫరీద్, మాజీ ఛైర్మన్ తంజీమ్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఆర్ సుభాష్, ప్రభు పటేల్, పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడు తూ.. 12వ శతాబ్దంలోనే కుల మత వర్గ రహిత సమాజం కోసం అనుభవ మంటపం ఏర్పాటు చేసిన గొప్ప అభ్యుదయ వాది, విశ్వగురు మహాత్మా బసవేశ్వరుడని అన్నారు. బసవేశ్వర బోధనలు స్ఫూర్తిదాయక మని, సమాజంలో కులం, మతం, వర్ణం, లింగ విభేదాలు లేవని, అందరూ ఒకటేనని 12వ శతాబ్దంలోనే విశ్వవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప మహనీయుడు విశ్వగురు మహాత్మా బసవేశ్వరుడని కొనియాడారు.

# అబద్ధాల ప్రచారంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ



* పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి మాజీ మంత్రి హరీష్ రావు

**జహీరాబాద్, మే 10( ప్రజా జ్యోతి న్యూస్ )** అబద్ధాలు ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి మాటలకు పొంతన లేదని ప్రజలు గ్రహించాలి, అబద్దాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల్లో గెలిచేందుకు కుట్ర చేస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారి 65 పై కుమారు హోటల్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్కు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తానే బిజెపి నాయకులతో కలిసిపోయి టిఆర్ఎస్, బిజెపి ఒకటని ప్రచారం చేస్తూ ప్రజలను మరో మారు మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ కుట్రను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు, శాసనసభలో పార్లమెంటులో ప్రజల పక్షాన పోరాడే బీఆర్ఎస్ కు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంలో పోరాడుతామని అన్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలోని చాలా మంది టిఆర్ఎస్ కార్యకర్తలు తండోపదండాలుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఎందుకు ఇంత ఆవేశపడుతున్నారో వాళ్లే తెలపాలని అన్నారు. ముఖ్య మంత్రి ఒక్క హామీ కూడా నెరవేర్చ నందున ఆయనపై ఏ కోర్టులో కేసు వేయాలో ప్రజలే చెప్పాలన్నారు. పది సంవత్సరాల తమ పాలనలో మైనారిటీలకు సమానమైన ప్రాధాన్య తను ఇచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క మైనార్టీ కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయాన ఆర్ఎస్ఎస్ కుటుంబం నుండి వచ్చిన వాడు కనక మైనారిటీలు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు. కెసిఆర్ తీసుకువచ్చిన ఎన్నో సంక్షేమ పథకాలకు కోతలు పెడుతున్నాడు. ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. మైనార్టీలను విద్యారంగంలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాల లను తీసుకువస్తే అందులో మౌలిక సదుపాయాలు లేకుండా ఎన్నో రకాల మార్పులు చేర్పులు చేస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని ఈ విషయాన్ని గ్రహించాలనే విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖీజర్ యాఫై, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం, షేక్ ఫరీద్, మహమ్మద్ తంజీమ్, అబ్దుల్లా, నామ రవి కిరణ్, మాజీ సర్పంచ్ మోహమ్మద్ అబ్దుల్ కలీమ్, మాజీ అధ్యక్షులు యాకూబ్, సయ్యద్ మోహియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో బిజెపిలో చేరిన కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు

* రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదు దళిత వర్గీకరణకు మోదీ సానుకూలం
* జహీరాబాద్ ను అభివృద్ధి చేశా భారీ మెజారిటీతో గెలిపించండి



**జహీరాబాద్, మే 10( ప్రజా జ్యోతి న్యూస్ )** రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదు అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేకసార్లు నొక్కి చెప్పారని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ అన్నారు. జహీరాబాద్ లోని బిజెపి కార్యాలయంలో గురువారం సాయంత్రం బిబి పాటిల్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి అధికారం లోకి వస్తే రా జ్యాంగాన్ని మారుస్తామని దుష్ప్రచారం జరుగుతుంది అ ని, బిజెపి, మోడీ ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని మార్చ బోమని మోదీ అనేక సందర్భాల్లో చెప్పారని అన్నారు. దళి త వర్గీకరణ కూడా చేసి తీరుతామని మోదీ హామీ ఇచ్చారు. లింగాయత్, మరాఠ కమ్యూనిటీతో సహా తదితర కులాలను బిసిలలో కూడా కలుపనున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఈ పదేళ్లలో మోడీ ని నిందించడానికి ఎటువంటి తప్పులు దొరకక తప్పుడు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రజలను మభ్య పెడుతున్నా రని ఆరోపించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంను అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, తదితర అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. ఈ నెల 13న బిజెపి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిబి పాటిల్ సమక్షంలో కాంగ్రెస్, బిజెపి కి చెందిన 150 మంది బీజేపీ తీర్థం పుచ్చు కున్నారు. బిబి పాటిల్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలి



* ఆగస్టు 15 తారీకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ
* మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 10** మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు ఇచ్చిన 6 గ్యారంటీలో ఇప్పటికే 500 రూపాయలు సిలిండర్ మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం జీరో కరెంట్ బిల్ అమలు చేయడం జరుగుతుందన్నారు బీసీ బిడ్డ గరీబోళ్ల కష్టాసుఖాలు తెలిసిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలను ఉద్దేశించి తెలిపారు ఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని నాడు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో అమలు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ దేశంలోని అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అవుతాడని ఎన్నారైజిస్ కూలీల రేటు 400 400 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి చంద్రం కృష్ణ గౌడ్ కౌడిపల్లి మాజీ సర్పంచ్ శివ ఆంజనేయులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిన్న చిన్నం రెడ్డి దుర్గా గౌడ్ ఆర్యవైశ్య జిల్లా నాయకులు గౌడ శ్రీనివాస్ వెంకటేష్ గుప్తా గుప్తా భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాఖయ్య కౌడిపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశం పాండు సత్యనారాయణ మోతిలాల్ గౌడ్ మక్బూల్ నాసర్ ఖాన్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 10** మెదక్ పార్లమెంటరీ బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం శుక్రవారం రోజున మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సారా రామగౌడ్ ఎంపీపీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా ఆధ్వర్యంలో బుజరంపేట్ వెంకటాపూర్ మహ్మద్ నగర్ కొత్తచెరువు తండా కన్నారం వెల్మకన్నె లింగంపల్లి తండాలో తదితర గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు గ్రామాలలోనే కాకుండా ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు అనంతరం రామా గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు వెంకట్రాం రెడ్డి గెలిచిన వెంటనే 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్‌అధ్యక్షుడు ప్రవీణ్ మాజీ సర్పంచ్ ఎల్లం నాయకులు మైపాల్ రెడ్డి మనోహర్ రెడ్డి అమర్ సింగ్ రవి సాగర్ రమణ అశోక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ మహాత్మా బసవేశ్వర జయంతి

**చేర్యాల ప్రజాజ్యోతి:** మహాత్మా బసవేశ్వర 891 జయంతిని వీర శైవ లింగాయత్ సమాజం అధ్వర్యంలో చేర్యాల లోని సాయి బాబా గుడి ఆవరణంలో శుక్రవారం ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా సమాజం గౌరవ అధ్యక్షులు నడిపుడి మఠం భవానయ్యా మాట్లాడుతూ 12వ శతాబ్దంలో గొప్ప సంఘ సంస్కరణలు తీసుకొచ్చిన మహానుబావుడు బసవేశ్వరుడని,అతని బోధనలు నేటి యువత ఎంతో ఆదర్శమని అన్నారు.

అనంతరం 2024 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సూరం సా యితేజస్వి, యం.సింధూజ అనే విద్యార్థినిలను సంఘం తరుపున సన్మానంచేసి షీల్డులు అందజేశారు.ఈ కార్యక్ర మంలో వీర శైవ సమాజం చేర్యాల మండల అధ్యక్షులు బిజ్జ రాము,కార్యదర్శి కంది ప్రసాద్, సుబ్రమణ్యాం, ఉమాపతి,మల్లేశం,సోమయ్య, వినోద్,రాజమౌళి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో శంకర్

**అల్లాదుర్గం మే 10 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శంకర్ పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం ఉండాలని, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించాలని ఈవో ప్రభాకర్ ను ఆదేశించారు. పోలింగ్ జరిగే ప్రాంతంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జహీరాబాద్ పార్లమెంట్ గడ్డ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు



**అల్లాదుర్గం మే 10 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం ఖాయ మని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసిం హులు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడు తూ టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల అభి వృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమించా డన్నారు. కళ్యాణ్ లక్ష్మి, షాద్ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, తదితర పథకాలు ప్రవేశపెట్టి కెసిఆర్ ప్రజల హృదయా ల్లో నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మోసపూరిత హామీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు మాట ఇచ్చిన 6 గ్యారంటీలు పేపర్లకే పరిమితమైందని, మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. బిజెపి మత రాజకీయాలు చేస్తుందని వచ్చే ఎన్ని కల్లో రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని జహీరాబాద్ ఎంపీగా గాలి అనిల్ కుమార్. ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజలు ఆలోచించి తెలంగాణను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

## బసవేశ్వరుడు అందరివాడు

* మహాత్మ బసవేశ్వరుని మార్గంలో నడవండి



**జహీరాబాద్, మే 10( ప్రజా జ్యోతి న్యూస్)** ప్రతి ఒక్కరూ బసవేశ్వర్ మార్గంలో నడవాలి మాత్మ బసవేశ్వరుడు 891 జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 65 నెంబర్ జాతీయ రహదారి పక్కనున్న మాత్మ బసవేశ్వర ప్రతిరూపానికి కొంతమంది ప్రముఖులు పూలమాల వేసి మాత్మ బసవేశ్వరుని జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం బార్అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మానిక్ పటేల్ మాట్లాడుతూ.... సమాజంలో నాటుకుపోయిన జాతి, వర్ణ, వర్గ, వివక్షతను రూపుమాపి సమ సమాజ నిర్మాణం కోసం మాత్మ బసవేశ్వరుడు తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మ బసవేశ్వరుడని కొనియాడారు, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు,. 12వ శతాబ్దంలోని కుల మతం వర్గ రహిత సమాజం కోసం అనుభవం అంటే ఏర్పాటు చేసిన గొప్ప అభ్యుదయ వాది విశ్వగురు బసవేశ్వరుడు అని అన్నారు, ఈ బసవేశ్వర జయంతి కార్యక్రమంలో బార సోషల్ వైస్ ప్రెసిడెంట్ మానిక్ పటేల్, మల్లికార్జున్ డాక్టర్, జ్యోతి న్యూస్ జర్నలిస్ట్ సంజీవ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు కాటా అశోక్, బసవేశ్వర భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో గులాబీ జెండా ఎగుర వేస్తాం

* వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు
* పాములపర్తి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

**మర్కూక్ మే 10( ప్రజాజ్యోతి ):** రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిస్తామని పాములపర్తి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్ గౌడ్,జుట్టు సుధాకర్,మేకల శ్రీనివాస్,చిన్న బోయిని లక్ష్మణ్,అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెదక్ గడ్డమీద వెంకట్రామిరెడ్డి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు.రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి ఒక బలమైన ఆర్థిక సామాజిక పునాదిని రాష్ట్రానికి వేశారని తెలిపారు.కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ,పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని పని చేసి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్ అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు. ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు.11 ఏళ్ళు జాయింట్ కలెక్టర్,కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామిరెడ్డి సేవలు వినియోగించుకోవలన్నారు.100 కోట్ల ట్రస్టుతో యువత, మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రారామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు.



# చేవెళ్ల బీఆర్ఎస్ అడ్డ... కాసానే బీసీలకు అండ...

యాలాల్ మే 10 ప్రజా జ్యోతి

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయమే లక్ష్యంగా యాలాల మండల వ్యాప్తంగా ప్రచారం ఊపందుకుంది. శుక్రవారం మండల పరిధిలోని కోకట్ గ్రామంలో గ్రామ సీనియర్ నాయకులు శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం




కొనసాగింది. మాడల్ బ్యాలెట్ ను గ్రామస్తులకు చూపించడంతోపాటు మొదటి ప్రాధాన్యత ఓటును మొదటి నెంబర్ పై వేసి కాసాని జ్ఞానేశ్వర్ కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు. వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ వ్యాప్తంగా ప్రజాధరణ పొందడంతో పాటు యావత్ దేశాన్ని మన రాష్ట్ర వైపు చూసే విధంగా చేసిందన్నారు. అనంతరం గ్రామ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముస్తఫా లు మాట్లాడుతూ.. కాసానికి జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమన్నారు. ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి కలిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని మిగతా పార్టీలకు చెంపపెట్టుగా నిలువనుందన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, అశోక్, రామచందర్, జావేద్, శ్రీనివాస్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రచార ప్రభంజనం

### గ్రామ గ్రామాన ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా పర్యటనలు
### మండల వ్యాప్తంగా వికసిస్తున్న కమలం
### వికసిత్ భారత్ వికసిత్ యాలాల

యాలాల్ మే 10 ప్రజా జ్యోతి

యాలాల మండల వ్యాప్తంగా ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఆధ్వర్యంలో బిజెపి ప్రచారంలో ముందుకు దూసుకుపోతుంది. ప్రచార పర్వానికి ప్రజలలో విశేష ఆదరణ లభిస్తుంది. ఎంపీపీ బాలేశ్వర గుప్తా తన మార్కును



కొనసాగిస్తూ నాయకులను, ప్రజలను ఏకం చేస్తూ ముందుకు సాగుతున్నారు. శుక్రవారం మండల పరిధిలోని జక్కేపల్లి, గిరిజాపూర్, పెర్కంపల్లి, ఎన్కెపల్లి తదితర గ్రామాలలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై బిజెపి విజయానికి ప్రణాళికలు రూపొందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... బిజెపి అధిష్టానంపై ప్రతి ఒక్కరికి నమ్మకముందన్నారు. చేవెళ్ల గడ్డ బీజేపీ అడ్డ అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని మోడీ నాయకత్వాన్ని బలపరచడం ఆనందంగా ఉందన్నారు. చేవెళ్ల అభ్యర్థి విజయం లక్ష్యంగా ప్రతీ కార్యకర్త అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వికసిత్ భారత్ తరహాలో వికసిత్ యాలాల మారిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయ దుందుభి మోగించనున్నారన్నారు. దేశవ్యాప్తంగా మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చేవెళ్ల అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. ప్రజలు పార్టీలకతీతంగా బిజెపికి ఓటు వేస్తామని చెప్పడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

# హస్తం ప్రభంజనం..

### ప్రచారంలో ముందంజలో హస్తం
### పార్టీ సీనియర్ నాయకురాలు రాణి
### ఆధ్వర్యంలో ప్రచార హోరు

యాలాల్ మే 10 ప్రజా జ్యోతి

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా మండల సీనియర్ నాయకులు రాణి విశ్వనాథ్ పూర్ లో నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల



కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ప్రజలను కోరారు. మోడల్ ఈవీఎం లను ప్రజలకు చూపిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటుగా రెండవ నెంబర్ ను నొక్కి కాంగ్రెస్ ను బలపరచాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... హస్తం ప్రభంజనాన్ని ఏ ఒక్కరు ఆపలేరన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా హస్తం తన సత్తా చాటిందో అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హస్తం హవా కొనసాగనుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచే దిశగా ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి కలవడం జరుగుతుందన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి, రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానన్నారు. తాను చేస్తున్న పార్టీ కార్యకలాపాలకు ఎవరు అడ్డు వచ్చినా భయపడేది లేదన్నారు. తాను కాంగ్రెస్ కుటుంబ సభ్యురాలినన్నారు. కాంగ్రెస్ విజయంలో తాను కీలకపాత్ర పోషిస్తానన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలను అనునిత్యం చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నాగప్ప, కృష్ణ, రాజు అంబరప్ప తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించే దిశగా అడుగులు

- -కాంగ్రెస్ ఇచ్చిన అన్ని గ్యారెంటీలు నెరవేరుస్తాం
- -రాష్ట్రంలో 14 స్థానాలు గెలుస్తాం
- -నేటి జనజాతర సభ విజయవంతం చేస్తాం
- -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- -సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి

తాండూర్ మే 10 ప్రజా జ్యోతి :

కష్టకాలంలో ఉన్న రాష్ట్రాన్ని గట్టిగించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరాయంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి ముఖ్య సలహా దారు వేము నరేందర్ రెడ్డి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గుర్తు చేశారు. శుక్రవారం రోజు తాండూరు ప్రజా భవన్ (ఎమ్మెల్యే )క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కుట్రలను భగ్నం చేస్తూ దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. దేశంలో లౌకిక వాదం గట్టిగ వినిపించడం జరుగుతుందని



పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమికి అత్యధికంగా స్థానాలు వస్తాయని ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. అలాగే రాష్ట్రంలో 14 స్థానాలు గెలుపొందటమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళాలకు ఫ్రీ బస్సు సౌకర్యంతో ఎంతోమంది లబ్ధి పొందుతున్నారన్నారు. అర్హులైన రైతుల ఖాతాలో రైతు బంధు జమ అయ్యాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంపై చేవెళ్ళ నియోజకవర్గ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని ఎన్నికల కోడు ముగిసిన అనంతరం 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించేందుకు స్వయంగా ఎమ్మెల్యేలే ప్రజల వద్దకు వెళ్తారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు మాసంలో రెండు లక్షల రైతు ఋణ మాఫి చేస్తామని ప్రమాణ పూర్వకమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్ళేందుకు ఆయన శక్తి మేరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని బాధ్యతలను భుజాన వేసుకున్నరన్నారు. కొద్దికాలంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి జాతీయ నాయకుల జాబితాలో చోటు చోటు దక్కించుకోవడం 15వ స్థానంలో నిలవడం ఊహించలేని పరిణామాలు అన్నారు. సీయం రేవంత్ రెడ్డి అదేస్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో ప్రజల నుంచి వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి దుర్ప్రచారం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నేడు జరిగే ప్రియాంక గాంధీ జన జాతర సభ దేశ రాజకీయాలనే ఓ మలుపు తిప్పుతుంది అన్నారు. దేశవ్యాప్తంగా అత్యధిక స్థానాలు గెలుపొంది ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఇట్టి సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, సహకార సంఘం చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ.

### -నవాబుపేట్ మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు
### -ఎన్నికల కోడ్ అనంతరం సంక్షేమ పథకాలు పూర్తిగా అమలులోకి
### భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అభివృద్ధి లేక హైదరాబాద్ కు వలస వస్తున్న ప్రజలు
### -ఎల్లకొండ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పామేనా బీమ్ భారత్ మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

నవాబుపేట్ మే 10 (ప్రజా జ్యోతి)

నవాబుపేట్ మండల పరిధిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎల్లకొండ గ్రామం, గంగ్యాడ, మాదిరెడ్డిపల్లి గ్రామాలలో ర్యాలీ తీస్తూ గడపగడపన ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భారత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెన భీమ్ భారత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం పేదవారి కోసం గ్రామాల అభివృద్ధి కోసం ఆరు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు ఎంతో హుందాగా ఉందని వర్ణించారు. పేదవారికి అనారోగ్యం వస్తే పెద్ద పెద్ద ఆస్పత్రులలో వైద్యం చేసుకోవడానికి వారి వద్ద ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉండే పేదరిక ప్రజలు బడుగు బలహీన ప్రజలు వీరి యొక్క కుటుంబాలు మామూలు స్థితిలో ఉన్న వీరిని ఆలోచించి దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దేంగాన్ని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికోసం కాంగ్రెస్ ప్రభుత్వం స్థాపన నుంచి ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పేదవారిని అభివృద్ధి దశలో నడిపిస్తుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో సాధారణమైన ప్రజలు గ్యాస్ పై వంట చేయడం కోసం గ్యాస్ సిలిండర్ కొనుక్కోవాలంటే ఆర్థిక భారం ఆ కుటుంబాల పైన పడుతుంది కాబట్టి వారి కోసం ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. 200 యూనిట్లు విద్యుత్ బిల్లు ప్రభుత్వము భరిస్తుందని తెలిపారు. ఎందుకంటే సాధారణమైన రైతులు దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రజలు పేదవారు బడుగు బలహీన వర్గాలు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలని వారందరూ కూడా అభివృద్ధి చెంది కుటుంబముతో ఆనందంగా జీవించాలని ఇటువంటి పథకాలను ప్రభుత్వము ప్రజలను ఉద్దేశించి తీసుకొచ్చిన పతకాలని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గానికి మొత్తం 3500 ఇండ్లు వస్తే అందులో మనం నవాబుపేట మండలానికి 500 ఇండ్లను ప్రభుత్వం ఇవ్వబోతుందన్నారు. కాబట్టి ప్రజలు ఒకసారి ఆలోచించి అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మన రాష్ట్ర నిధులు మనకు రావడం కోసం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన రాష్ట్ర ఇంకా అభివృద్ధి చెంది దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. అందుకోసం మన పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవానికి అందెందుకు ప్రతి



గ్రామంలో ఒక కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా నిజమైన పేదవారికి ఇల్లు ఇచ్చి గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. రైతుల యొక్క రుణమాఫీ కూడా ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టు వేసి మరి చెప్పడం జరిగిందని తెలిపారు. కాబట్టి రైతు రుణమాఫీ కచ్చితంగా ఆగస్టు 15 లోపు అయితదని వేరే పార్టీల నాయకులు కల్లిబిల్లి మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలే అయింది అయినా కానీ దేశంలోని ప్రతి రాష్ట్ర అభివృద్ధి చెందాలని రైతు రాజ్యం రావాలని పేదల రాజ్యం రావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని అందులో కూడా మన చేవెళ్ల నియోజకవర్గం ఉండాలని మన తెలంగాణ రాష్ట్రం ఉండాలని అందు నిమిత్తం కేంద్రంలో పార్లమెంట్ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని నిలబెట్టడం జరిగిందన్నారు. ఎందుకంటే రంజిత్ రెడ్డి ఎప్పుడు పిలిచినా పలికే వ్యక్తి అభిమానం కలిగిన వ్యక్తి అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అని అందుకోసమే రంజిత్ రెడ్డిని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి మన నవాబుపేట్ మండల్ అభివృద్ధి చెందాలంటే మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది అదేవిధంగా కేంద్రంలో కూడా అధికారంలో ఉంటే నీళ్లు నిధులు నియామకాలు అభివృద్ధి అనేది తొందరగా జరుగుతుందని తెలిపారు. భారతదేశం ప్రస్తుతం ఉన్న రాజకీయ కోణంలో ఆలోచిస్తే ప్రమాదంలో ఉందన్నారు. భాజపా పార్టీ మతం పేరుతో చేస్తున్న రాజకీయం మీకందరికీ తెలిసిందే. దేవుడు మన అందరికీ కూడా దేవుడే మనము కూడా రాముని భక్తులం ప్రతిరోజు రామునికి దండం పెట్టుకొని మన ప్రయాణం సాగిస్తున్న వారం కానీ భాజపామాత్రం రాముని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడం సరి అయింది కాదన్నారు. భాజాప అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే అవకాశం ఉందన్నారు. ఈ రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు పేదవారు సమానత్వం సౌభాతృత్వం సమన్యాయ పరిపాలన జరగాలని ఆయన రచించిన రాజ్యాంగానికి ఈరోజు గండిపడే అవకాశం ఉందన్నారు. కాబట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉన్నదన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నుండి ప్రజలు వలస వచ్చి హైదరాబాద్ ప్రాంతంలో జీవిస్తున్నారు. ఎందుకు అంటే ఆ రాష్ట్రంలో అభివృద్ధి విషయము వదిలి పెట్టి వాళ్ళ అధికారం కోసం స్వార్థం కోసం చేస్తున్న పనులను బట్టి సొంత గ్రామాలను వదిలి హైదరాబాద్ ప్రాంతానికి రావడం అంటే వాళ్ల యొక్క జీవన విధానం ఆ ప్రాంత అభివృద్ధి ఏ స్థాయిలో ఉన్నదో ఒక్కసారి మీరే ఆలోచించండి అని తెలిపారు. అందుకే భారతదేశం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ వల్లనే సాధ్యమని తెలిపారు. కాబట్టి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే భారతదేశ పరిపాలన సామాన్య ప్రజల అభివృద్ధి బడుగు బలహీన వర్గాల క్షేమం ఇవన్నీ జరుగుతాయని తెలిపారు. మన చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి చెందడం కోసం రంజిత్ రెడ్డిని నిలబెట్టడం జరిగిందన్నారు. అందుకే రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు భాజపా పార్టీ అధికారంలో ఉండి అభివృద్ధి కాదు రాష్ట్రాల మధ్య మనుషుల మధ్య చిచ్చులు పెట్టడం జరిగిందన్నారు. ప్రాంతాలు అభివృద్ధి చెందక ప్రాంతాలు నష్టపోయే విధంగా పరిపాలన విభాగం ఉందన్నారు. ఎన్నికల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని అమలులోకి వచ్చి అందవలసిన ప్రతి పేదవానికి ప్రతి బడుగు బలహీన వర్గాలకు అందుతాయని తెలిపారు. ఎన్నికల కోడ్ వలన ఈ సంక్షేమ పథకాలు కొన్ని మాత్రం ఆగినవి కాబట్టి ఆ ఆగిన సంక్షేమ పథకాలు కూడా ఎన్నికల కోడ్ అనంతరం అమలులోకి వస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో లాగా కాకుండా ఈసారి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మన ప్రాంతీయ అభివృద్ధికి మనమే మార్గం వేసుకొని మన అభివృద్ధిని మనమే చేసుకోవాలన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నుంచి బలమైన నాయకులు మనకు రావడం వల్ల ఇంకా అత్యధిక మెజార్టీతో రంజిత్ రెడ్డి గెలిచే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని అదే విధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మన రాష్ట్ర అభివృద్ధి ఇంకా సులువుగా ఉంటుందన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నియామకాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు సకాలంలో వచ్చి రాష్ట్ర అభివృద్ధి అంచలంచలుగా ఎదుగుదలకు ఈరోజు మనము పునాది వేస్తే ఆ పునాది మన రాష్ట్రం భారతదేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రముగా ఉండే విధముగా మన అభివృద్ధిని మనం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసుధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కౌకుంట్ల బందయ్య గౌడ్, మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి, కొండల్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణపురం ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి,ఎంపిటిసి ఎగ్బల్,మాజీ సర్పంచ్ లు రావుగారి వెంకట్ రెడ్డి, బొబ్బిలిగామ శ్రీనివాస్ గౌడ్,రఫీ,ఉపాధ్యక్షులు శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్,మల్లేశం,ఆనందం, మంజుల, జ్యోతి, నర్సింహా రెడ్డి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు మన అంజన్న

### మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

కొత్తూరు మే 10 (ప్రజా జ్యోతి)

గెలుపు ఓటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్య ఉండే అంజయ్య యాదవ్ లాంటి నాయకుడు దొరకడం షాద్నగర్ నియోజకవర్గం ప్రజల అదృష్టమని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. షాద్ నగర్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు కొత్తూరు బీఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న పదిహేనులలో చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని అలాంటి నాయకుడు మళ్ళీ రావాలని ప్రజలు,కార్యకర్తలు,నాయకులు కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని అంజన్నకు పుట్టిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్,మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరమోని వెంకటేష్ ముదిరాజ్, సిటీ కేబుల్ వెంకటేష్,శ్రీను చారి,వీరమోని శ్రీను ముదిరాజ్,శ్రీను చారి,మున్సిపాలిటీ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కోస్గి యాదయ్య,ప్రమోద్, ప్రకాష్, గోపి,నరసింహ గౌడ్ , పి శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్, గండేటి సాయి కిరణ్, రాజశేఖర్,నాట్కో విష్ణు,నాగరాజు గౌడ్,భాస్కర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తం

### జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మే10(ప్రజాజ్యోతి) చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రాములు గౌడ్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన కొండాపూర్ డివిజన్ మహిళ నాయకురాళ్లు రాణి,సావిత్రి,లక్ష్మి,రేవతి మహిళా నాయకులు వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ఈ.సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల ఆశీర్వాదం ఈసారిబలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు,కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగం గౌడ్,సంజయ్ కుమార్, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు

- ఎన్నికలు నిర్వహించడానికి 2,247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో జిల్లాలో పటిష్ట బందోబస్తు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్
- జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




**జగిత్యాల ప్రతినిధి / జగిత్యాల క్రైమ్, మే 10 (ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని, శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 2,247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఇన్స్ పెక్టర్ స్థాయి అధికారితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 97 రూట్ మొబైల్స్, 20 క్విక్ రియాక్షన్ టీమ్స్ / స్ట్రయికింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ కేంద్ర బలగాలు, ఛత్తీస్ ఘడ్ హోమ్ గార్డ్స్ 800 మంది, సీఐడీ పోలీస్ అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కూడా ఉపయోగిస్తామని అన్నారు.

**లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తు**

జగిత్యాల జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 927 ఉండగా ఇందులో సాధారణ పోలింగ్ స్టేషన్లు 807, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 120 ఉన్నాయని తెలిపారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా 8,19,838 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 3,92,257 మంది, మహిళలు 4,27,546 మంది, ట్రాన్స్ జెండర్స్ 35 మంది ఉన్నారని అన్నారు. కాగా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు రూ. 2,21,53,310 ఉందన్నారు. అదే విధంగా మద్యం లీటర్లలో 2,769 సుమారుగా వీటి అంచనా విలువ రూ. 14,43,015 ఉంటుందన్నారు. ఇతర పట్టుకున్న సామాగ్రి సుమారుగా రూ. 67,45,011 ఉంటుందన్నారు. ఇందులో బంగారం 1.506 కిలోలు, వీటి అంచనా విలువ సుమారుగా రూ. 90,00,000 అని, గంజాయి సుమారుగా 15.81 కిలోలు ఉండగా %శ్రీ% అంచన విలువ రూ. 3,95,000 ఉందన్నారు. సీజ్ చేసిన నగదు, లిక్కర్, గంజాయి, గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ రూ. 3,97,36, 336 ఉంటుందని తెలిపారు.

**జిల్లాలో ఇప్పటి వరకు 612 మంది బైండోవర్**

గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను, అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని పోలీసులు తెలిపారు. రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. 246 ఎన్బీడబ్ల్యూ ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 6 వరకు నమోదు కావడం జరుగుతుందన్నారు. కాగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధముల డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సీఆర్ పీసీ అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న మొత్తం 45 ఆయుధములు డిపాజిట్ కాబడినవని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్టహౌస్‌లు, హెూటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి
- రైతులు సొంతంగా ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుంటే ఉపాధి హామీ పథకం క్రింద చెరువు మట్టి అందజేస్తాం



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే - 10:** జిల్లాలోని రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలని, దీనివల్ల చాలా లాభాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ఎండాకాలంలో నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి ఆ మట్టిని పొలాల్లో వేసుకోవాలని, ఆ మట్టిని పొలాల్లో వేసుకోవడం వలన చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, సారవంతమైన మట్టిని పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతమవుతాయని, చెరువు మట్టిలో ఎక్కువగా ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. చెరువు మట్టి లోతు బట్టి అందులోని పోషకాలు ఆధారపడి ఉంటాయని, ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు పొలంలో మట్టిని నింపుకోవడం ద్వారా వర్షాల వల్ల నీటి కోతకు గురైన భూములకు చికిత్స జరుగుతుందని , చెరువు మట్టి వేయడం, పచ్చి రొట్ట పెంచడం, పశువుల పేడ ఉపయోగించడం వంటివి చేయడం వల్ల భూమి గుల్లబారి పోషకాలు పెరుగుతాయని మురుగు నీటిపారుదల పెరగడమే కాకుండాఎరువుల అవసరమూ చాలా వరకు తగ్గుతుందని అన్నారు. చెరువు మట్టిని పొలాల్లో ఉపయోగించడం ద్వారా కరువు, వర్షాభావ పరిస్థితులను కూడా ఎదుర్కొనే శక్తిని నేలకు అందిస్తుందని, దిగుబడి కూడా ప్రతి పంటలోనూ ఎకరానికి 20 నుండి 30 శాతం పెరుగుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో చెరువు మట్టి వేసుకోవాలనుకుంటే సొంత ట్రాక్టర్ ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులోని మట్టి పూడిక తీసి ట్రాక్టర్లలో లోడ్ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారం



**వేములవాడ, మే 10, (ప్రజాజ్యోతి):** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి, గాంధీనగర్, జాతర గ్రౌండ్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగల శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్, తోట రాజు, బొందిల మహేష్, అంబటి చందు, ముంజ ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

- చివరి రోజు ప్రచారంలో ప్రధాన పార్టీల జోరు
- ఓటర్లను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు
- ఈనెల 13న లోక్ సభ ఎన్నికల పోలింగ్
- జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు



**జగిత్యాల ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాలో లోక్ సభ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. శనివారంతో లోక్ సభ ఎన్నికల ప్రచార పర్వం ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వీలైనంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్లేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు తిరగని ప్రాంతాలను ఒకసారి రీ షెడ్యూల్ చేసుకుంటున్నారు. కాగా మార్చి 16వ తేదీన పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. రాష్ట్రంలో ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చారు. ఇక నామినేషన్ల దాఖలుకు 25వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరుగుతుంది. జూన్ 4వ తేదీన ఫలితాలను వెల్లడించనున్నారు. ఇక లోక్ సభ పోలింగ్ సందర్భంగా నేటితో ప్రచారానికి తెరపడనుంది. శనివారం సాయంత్రం 6 గంటల వరకే ప్రచారంలో పాల్గొనాల్సి ఉంటుంది. నిజానికి సాయంత్రం 5 గంటల వరకే ప్రచారాన్ని ముగించాల్సి ఉంటుంది. కానీ.. ఎండల తీవ్రత కారణంగా ప్రచార సమయాన్ని పొడిగించారు. అదే విధంగా రాజకీయ పార్టీల విన్నపం మేరకు పోలింగ్ సమయాన్ని కూడా కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంట వరకు ఓటు వేయవచ్చు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు వరకే ప్రచారం నిర్వహించుకోవాలి. ఇదిలా ప్రతి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం అభ్యర్థులకు సాధ్యపడలేదు. దీంతో పార్టీ ప్రతినిధులు, స్థానిక నేతలకు ప్రచార బాధ్యతలను అప్పగించారు. నేరుగా ప్రచారంలో అభ్యర్థులు పాల్గొనకపోవడం వల్ల ఓటింగ్‌పై ఏమైనా ప్రభావం చూపుతుందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక పోలింగ్ ను పెంచేందుకు మాత్రం ఎన్నికల సంఘం అన్ని చర్యలు తీసుకుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ప్రచారానికి మరికొద్ది గంటలు మాత్రమే సమయం ఉండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఆ పార్టీల అభ్యర్థులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# జీవితంలో చేసే మంచి పనులే చివరి వరకు మనకు తోడుగా ఉంటాయి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సాటి ఉద్యోగి కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం 15 లక్షల 73 వేలు విరాళం
- మానవత్వంను చాటిన ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసలు
- సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేల విరాళం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే -10:** జీవితంలో మనం చేసే మంచి పనులే మనకు చివరి వరకు తోడుగా ఉంటాయని , ఈ ప్రపంచం వదిలి వెళ్లే సమయంలో మనం చేసిన మంచి మాత్రమే అందరికీ గుర్తుండి పోతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య శాఖ సీనియర్ అసిస్టెంట్ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన 15 లక్షల 73 వేలు విరాళం పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజగోపాల్ కుమారుడి గుండె సంబంధిత చికిత్స బెంగళూర్ ఆసుపత్రిలో చేయించేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం కలెక్టర్ గారి పిలుపుతో జిల్లా అధికారులు, జిల్లాలోని ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ ఉద్యోగ, ఉపాధి సంఘాల ప్రతినిధులు 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఉద్యోగులంతా ఒకే కుటుంబానికి చెందిన వారమని, ఒక ఉద్యోగికి వచ్చిన సమస్య మిగతా ఉద్యోగులను కదిలిస్తుందని పెద్దపల్లి ఉద్యోగులు నిరూపించారని, మానవతా దృక్పథంతో సహ ఉద్యోగి కుమారుడు వైద్య ఖర్చుల నిమిత్తం ధారాళంగా విరాళాలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మనం సంపాదించిన ఆస్తి, డబ్బు, హెూదా చివరికి మనతో ఉండవని, జీవితంలో చేసే మంచి పనులు మాత్రమే చివరి వరకు మనతో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులు తమ కుటుంబంతో తగినంత సమయం గడపాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం లేదా యోగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత ప్రపంచంలో ఉన్న పరిస్థితులలో ఉద్యోగులంతా తప్పనిసరిగా హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులకు త్వరలో ఆర్థిక నిపుణుల ద్వారా నిధుల నిర్వహణ పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాజగోపాల్ అనే ఉద్యోగికి వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు మనమంతా మన వంతు కృషి చేసీ వారికి అండగా నిలిచామని, భగవంతుడు ఆశీస్సులతో వారి కుమారుడు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటాడని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి మరో 10 మందికి సహాయం అందజేస్తాడని ఆశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి ఆశీస్సులు, బలమైన కాంక్షతో రాజ్ గోపాల్ కుమారుడి ఆరోగ్యం బాగు పడాలని విరాళాలు అందించారని, మన కోరిక, ఆశీస్సులతో ఆ బాబు ఆరోగ్యం బాగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం అజెండాగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్ లు మాట్లాడుతూ, మన సహచర ఉద్యోగి కుమారుని ఆరోగ్యం దెబ్బతిందని, మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ గారి పిలుపుమేరకు ఉద్యోగులంతా ధారాళంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని అన్నారు. జిల్లాలోని టీఎన్జీవోలు, గెజిటెడ్ అధికారుల ఉద్యోగుల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా అధికారులు, ఇతర ఉద్యోగులు తమకు తోచినంతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారని, ఇప్పటి వరకు మొత్తం 15 లక్షల 73 వేల 634 రూపాయలు సేకరించామని, వీటిని రాజగోపాల్ వారి కుమారుని వైద్య చికిత్స నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మార్కెటింగ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా గడ్డం పంపించింది గెలిపించండి

- మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్

**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి), మే 10:** మండల కేంద్రంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీంఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్యారెంటీ కార్డులతో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మహబూబ్ రసూల్ నసీర్ పూరిపొద్దీన్ అబ్దుల్లా మోదీనా మోసిన్ హాని ఎమ్మె ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో కాంగ్రెస్‌కు కొత్త జోష్

బిఆర్ఎస్‌కు గుడ్ బాయ్ చెప్పినా మాజీ సర్పంచ్



**సుల్తానాబాద్ మే 10 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట అల్లిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం మోహన్ రెడ్డి ఆవుల వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి రాజ కొమురయ్య తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ కు గుడ్ బాయ్ చెప్పి శుక్రవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -10:** భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా



ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించ కూడదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ. ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్‌ని ఎంపీగా గెలిపించండి

బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు బొద్దుల గజేందర్



**జగిత్యాల రూరల్, మే 10 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ పరిధిలోని తారక రామ్ నగర్ 47, 48 వార్డులలో శుక్రవారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దుల గజేందర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం భాగంగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ధర్మపురి అరవింద్ ను నిజామాబాద్ ఎంపీగా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా టౌన్ జాయింట్ కన్వీనర్ అక్కినపెల్లి వంశీ, బూత్ అధ్యక్షులు ఆనంద్ సింగ్, పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ట్రాక్టర్ డబ్బా టైర్లు చోరి






**జమ్మికుంట,మే10( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ డబ్బా రెండు టైర్లు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు..దీనిపై ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు గడ్డివానిపల్లి కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ తెలిపారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కూడా గ్రామపంచాయతీకి సంబంధించిన ఫ్యాన్, బోర్ మోటర్ ను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని, గ్రామపంచాయతీ పాలకవర్గం,అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం వహించిందని తెలిపారు.. పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ని కలిసి పిర్యాదు చేసామని నిందితులను తొందరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో గడ్డి శ్రీనివాస్, సల్పాల సాయిలు, చింతల ఐలయ్య, గొర్ల సునీల్ పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే...!

-అద్వానంగా రోడ్లు
-రోడ్లపైకి వస్తున్న వర్షపు నీరు
-సమస్య పరిష్కారం అయ్యేనా

టేకులపల్లి, మే 10, ప్రజాజ్యోతి:



మండలంలోని ఎస్సీ కాలనీలో వర్షం పడితే చిత్తడే అన్న చందంగా ఉంటుంది ఆ రోడ్డు పరిస్థితి. నీరు పేరుకుపోవడం వల్ల ఎస్సీ కాలనీ ప్రజలు రోగాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చి మీకు అది చేస్తాం... ఇది చేస్తామని ప్రగల్బాలు, లేనిపోని వాగ్దానాలు చేసి ఓట్లు వేశాక ప్రజలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకున్న నాథుడే కరువయ్యారనేది వాస్తవం. ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన తరువాత అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కనీసం ఇండ్ల మధ్యలో ఉన్న డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను సైతం తొలగించకపోవడం వల్ల వర్షం వస్తే నీరు అంత రోడ్డు పైకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ సమస్యలను తెలియజేసినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని ఎస్సీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా చొరవ చూపి మా రోడ్ల పరిస్థితిని ఇబ్బందికరంగా ఉండడం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.

## సీపీ భాట దళ కమండర్ కు జైలు శిక్ష

ఇల్లందు, మే 10, ప్రజాజ్యోతి:

2018లో సీపీ భాట అజ్ఞాత దళ కమండర్ భోగి భద్రయ్య కేసులో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి 3 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2018లో అప్పటి కొమరారం యస్ఐ ప్రవీణ్ కుమార్ కొమరారంలోని భగత్ సింగ్ సెంటర్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా భోగి భద్రయ్య ఆటో దిగి పారిపోతుండగా అతనిని పట్టుకొని తనిఖీ చేయగా ఒక రివాల్వర్ దొరికింది. అతనిని విచారించగా సీపీ బాట దళ కామాండర్ గా పని చేస్తున్నానని, కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడినని తెలుపడంతో అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. కోర్టులో సాక్షుల విచారణ అనంతరం ఇల్లందు జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి పై విదంగా తీర్పు ఇవ్వడం జరిగింది. నేరస్తుడికి శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీనివాస్, రచిత, గుండాల సీఐలు రవీందర్, దారం సురేష్, యస్ఐ ప్రవీణ్ కుమార్, సోమేశ్వర్, కోర్టు కానిస్టేబుల్ రామారావు లను జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజ్ అభినందించారు.

## కారేపల్లి లో ఘనంగా పివి రావు జయంతి వేడుకలు

కారేపల్లి, మే10, ప్రజా జ్యోతి:

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు పోతుల విశ్వేశ్వర రావు 75వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సింగరేణి మండల మాల మహానాడు మండల అధ్యక్షుడు సోమందుల రాములు నాయకత్వంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పివి రావు జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు నాయకులు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ పివి రావు ఆనాటి ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ అంటూ ఎస్సీలను




విడదీసే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ రిజర్వేషన్ను వద్దంటూ రిజర్వేషన్ పేర్లతో దళిత కుటుంబాలని విడతీయొద్దంటూ దళితులందరూ కలిసే ఉండాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారందరూ కలిసి ఉంటే రాజ్యాధికారం వస్తుందని రాజ్యాధికారాన్ని రాకుండా ఆనాటి ప్రభుత్వాలు కుట్ర చేయడం జరిగింది. కావున ఆ కుట్రని ఆనాడు గవర్నమెంట్ టీచర్ గా ఉన్న కీర్తిశేషులు పివి రావు మాల మహానాడు వ్యవస్థను స్థాపించి తన కుటుంబాన్ని సైతం జాతికి అంకితం చేసిన గొప్ప మహనీయుడు వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన చేసిన పోరాటాన్ని మనం కూడా చేయాలంటూ చంద్ర ప్రకాష్ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు గ్రామ శాఖ నాయకులు కొక్కిలి యుగంధర్ , చెవుల శ్రీనివాసరావు, సోమందుల నాగరాజు, తోట మల్ల సాయి చెవుల చందు, సోమందుల వెంకటేశ్వర్లు, తడికమల్ల నరేష్, నంద నూరి సురేష్ ,తలారి అనీలు, చెవుల అనీలు, చెవుల చంద్రశేఖర్ ,సోమందుల రఘుబాబు, మైపా అనిల్, సోమందుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నీ ఓడించండి

కొండబోయిన నాగేశ్వరరావు.

కారేపల్లి, మే10, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద చెరువు వద్ద శుక్రవారం ఉపాధి కూలి లతో జిల్లా సిపిఎం



నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ 2004 పార్లమెంట్ ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వాన్ని మద్దతు తెలిపిన సిపిఎం ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం, పోడు భూముల అటవీ హక్కు చట్టం సమాచార హక్కు చట్టం లాంటివి సాధించగా గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి చట్టాలను సవరణ చేస్తూ ఉపాధిని కొల్లగొడుతుందని రాజ్యాంగాన్ని రద్దు పరుస్తాం అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలి, సిపిఎం, వామపక్షాలు బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డి గారిని గెలిపించుటకు ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలను సాధించుకోవాలని ఆయన కోరారు. ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావటకు ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డి గారిని తప్పక గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సిపిఎం నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, పచ్చిపాల నరసయ్య, దాసరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, రాచ బంటి నాగేశ్వరరావు, బోడ బన్సీ, ఇస్లావత్ శంకర్, బోడ రవి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారం నిలిపివేయాలి

ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 10, ప్రజాజ్యోతి: శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల



ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియ జేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎంసిఎంసి కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలీ లలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ



సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్ , యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించా లని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులతో మాట్లాడుతూ,లి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం నిర్వహించే మాక్ పోల్ నివేదిక, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన టేబుల్లు ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద పోలింగ్ కేంద్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సెక్టార్ అధికారుల వద్ద ఉన్న ఈవీఎం యంత్రాలు ఎట్టి పరిస్థితులలో వాహనంలో నుంచి బయటకు తీయవద్దని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు మరమత్తుకు గురైనప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు మధు, దామోదర్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ మరియు సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం బాయ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి ని సస్పెండ్ చేయాలి

మణుగూరు రూరల్, మే 10, ప్రజాజ్యోతి

విద్యార్థులకు భోజనం నాణ్యతతో పెట్టకుండా అన్నంలో పురుగులు వచ్చిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెట్టగూడెం గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి



ని సస్పెండ్ చేయాలని పిడియస్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ జిల్లా నాయకులు మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం కళాశాల విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని పి డి యస్ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా విద్యార్థులకు సరైన భోజనం అందించకుండా విద్యార్థులకు రావాల్సిన సీజనల్ ఫ్రూట్స్, బిస్కెట్స్, ఎగ్స్, విద్యార్థులకు ఇవ్వకుండా మాయం చేస్తూ అడిగిన విద్యార్థులను కక్షపూరితంగా టార్గెట్ చేసి బెదిరింపులకు గురి చేయడం, కళాశాల సిబ్బందితో విద్యార్థులపై ఒత్తిడి చేపించి విద్యార్థులను టీసీలు ఇచ్చి ఇంటికి పంపించే విధంగా గిరిజన విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ ఇంత కక్షపూరితంగా వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలకు రెగ్యులర్ గా హాజరు కాకపోవడమే కాకుండా ఫుడ్ ఇంచార్జీ లను నియమించి వారి పని విధానంతో సరైన పరిశీలన లేకపోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన ఫుడ్ అందకపోవడం వలన తీవ్రమైన



ఎండల సమయంలో విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాలు కావడం వలన డిగ్రీ పరీక్షలు సరిగా రాయలేని పరిస్థితి ఏర్పడింద ని వారు అన్నారు. ప్రిన్సిపాల్ సరైన అడ్మినిస్ట్రేషన్ లేకపోవడంతో సీనియర్ విద్యార్థులు కొంతమంది జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడడం సీనియర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మద్దతు పలుకుతూ వారిని ప్రోత్సహించడంతో విద్యార్థుల మధ్య రెండు బృందాలుగా ఏర్పడి కళాశాలలో ఘర్షణ వాతావరణం ఏర్పడే విధంగా ప్రిన్సిపాల్ వ్యవహార శైలి ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ కళాశాలపై పర్యవేక్షించి జరుగుతున్న పరిణామాల పట్ల పరిశీలన చేసి కళాశాల ప్రిన్సిపాల్ ను స్పెండ్ చేసి వివాదానికి పాల్పడుతున్న కొంతమంది అధ్యాపకులను సైతం కళాశాల నుండి మార్చి కళాశాలలో విద్యార్థులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

ఉపాధి హామీ కూలీలకు పిలుపునిచ్చిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రలావు

పెనుబల్లి, మే 10, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండలంలో ఉపాధి హామీ కూలీల ప్రదేశంలో ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి శ్రీ రఘురాం రెడ్డికి మద్దతుగా




ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రలావు, సిపిఎం పార్టీ పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ పేద ప్రజలకోసం, పేద ప్రజలపక్షాన, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, కూలీల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందని అన్నారు. పెనుబల్లి మండలంలో భూ పోరాటాలు కూలి పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం పార్టీకి ఉన్నదని అన్నారు. యూపీఏ -1 ప్రభుత్వంలో ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కులచట్టం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కుచట్టం లాంటి ముఖ్యమైన చట్టాలు పోరాడి సాధించామని, కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా బీజేపీ ఆకలి నుండి ఆనందం వరకు ఆంక్షలు విదిస్తుందని అన్నారు. ఆవు మాంసం తింటున్నారని అక్లక్ ను చంపారని, చరిత్రను వక్రీకరిస్తున్నారనీ, ప్రశ్నించే వాళ్ళను జైల్లో పెడుతున్నారని చివరకు ఢిల్లీ, జార□ండ్ ముఖ్యమంత్రులను సైతం జైల్లో పెట్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. రామ మందిరాన్ని చూపెట్టి ఓట్లు అడగడం ఎలా కరెక్టో ఆలోచించాలని పిలుపునిచ్చారు. మోడీ హయాంలో ఒక్క కొత్త ఆసుపత్రి అయినా కట్టారా అని ప్రశ్నించారు. పైగా ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియన్ ఎయిర్ లైన్స్, ఇండియన్ రైల్వేస్, దేశ నవరత్న కంపెనీలను అమ్ముతున్నారని, ఎల్ఐసి ని సైతం ప్రైవేట్ పరం చేస్తుందని దుయ్యబట్టారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న కేరళలో అభివృద్ధి చేశామని, విద్యా అభివృద్ధి జరిగిందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి చేతి గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గూగుల్ రాజారావు, కంద సత్యం, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### మాతృ సంస్థకు వెలుతున్న ఎంపీటీసీ తుమ్మూరి కృష్ణారెడ్డి

సత్తుపల్లి మార్చి 10:(ప్రజా జ్యోతి) ఆర్ .సి.:

మాతృ సంస్థ మా కుటుంబం.. మధ్యలో టిఆర్ఎస్ లో జాయిన్ అయి ఎంపిటిసి గా గెలిచి మళ్ళీ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో సేవలు చేసేందుకు నా పదవికి రాజీనామా చేస్తున్నానని కిష్టాపురం నారాయణపురం చెందిన తుమ్మూరి కృష్ణారెడ్డి శుక్రవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు తాత మధుకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ లో సేవ చేసేందుకు పార్టీ మారుతున్నానని నారాయణపురం కిస్టాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడిన రామసహాయం రఘురామరెడ్డిని కొత్తగూడెంలోకలిసి మా మద్దతు మీకేనని తెలిపినారు.



## వారి భరోసా తోనే కాంగ్రెస్కు సంపూర్ణ మద్దతు

కార్యకర్తల అభీష్టం శిరోధార్యం.

టిడిపి కార్యకర్తల రక్షణే ప్రధాన ఎజెండా.

టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు.

కారేపల్లి, మే 10, ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ భరోసా తోనే టిడిపి కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు అందజేస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మండెపూడి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో శుక్రవారం విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ కార్యకర్తలను ఆపద సమయంలో బాసటగా నిలుస్తామని మంత్రి, ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. టిడిపి కార్యకర్తల మనోభావాలకి అనుగుణంగా కార్యకర్తల రక్షణ ప్రధాన ఎజెండాగా నేతల ఏకగ్రీవ తీర్మానాలతో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురామరెడ్డికి మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ప్రధాన రాజకీయ శత్రువు అయిన టిఆర్ఎస్ పార్టీ నేత టిడిపి పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి రామనాథం నుంచి బిజెపికి మద్దతు ఇవ్వాలని ఎలాంటి ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు. ఖమ్మంలో పార్టీ అభ్యర్థికి మద్దతుగా 50వ డివిజన్లో నుండి వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మండలం లో 20 టిడిపి గ్రామ శాఖలు అభిప్రాయాల కనుగుణంగానే మద్దతు నిర్ణయం తీసుకున్నామన్నారు. కమలాపురంలో శుక్రవారం సాయంకాలం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటి వెంకటేశ్వర్లు, చిన్ని శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, గంగరబోయిన శ్రీనివాసరావు, దుగ్గండి కొండలరావు, మొక్కపాటి మోహన్రావు, నాగన్న, నాగేశ్వరరావు, కొత్త వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

### దళితుల జీవిస్తున్నారంటే కాంగ్రెస్ రాజ్య ఫలమే...

సత్తుపల్లి మార్చి10: (ప్రజా జ్యోతి) ఆర్ .సి.

దళితులందరూ ఏకతాటిపై ఉండి పార్లమెంట్ అభ్యర్థిని రామసహాయం రఘురామిరెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య అన్నారు.. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి నివాసం



ఏర్పాటు చేసిన నియోజకవర్గ దళిత సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి మద్దతు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బిజెపి దళితులకు చేసింది ఏమిటి అనేక రాష్ట్రాల్లో దళితులను చిత్రహింసలకు గురిచేసింది బిజెపి పాలన కాదా అని ఎద్దేవా వేశారు. మళ్లీ బిజెపి పాలన వస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, రిజర్వేషన్ ఎత్తేస్తారని, ప్రతి దళితుడు జీవిస్తున్నాడంటే కాంగ్రెస్ పార్టీ కారణం అన్నారు. దళితులకు గృహాలను పోడు భూములను ఫీజు రీ ఎంబర్స్మెంట్ లను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బిజెపి వల్ల ముందు ముందు ఎస్సీ ఎస్టీ బీసీలకు మనుగడ ఉండదని, దళితులంతా ఏకమై పార్లమెంట్ అభ్యర్థి అయిన రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి జిల్లా తరఫున గెలుపును అందించాలన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన తోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,దళిత నాయకులు ఆనంద్ కరుణాకర్ వెంకటేశ్వరరావు శ్రీను శామ్యూల్ జక్కుల ప్రభాకర్ గాదె చెన్నరావు కమల్ పాషా తదితరులు వున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు అవమానం

### ప్రధాని వేదికపైకి అనుమతించని ఎస్పీ

హైదరాబాద్,మే10: ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు అవమానం జరిగింది. బీజేపీ కీలక నేతలు సభా వేదికపైకి వెళ్లాల్సి ఉండగా.. ఎమ్మెల్యే రాజాసింగ్ ను మాత్రం వెళ్లనివ్వలేదు. రాజాసింగ్ వేదికపైకి వెళ్తుండగా.. ప్రధాని మోదీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది అయిన ఎస్పీజీ అనుమతి నిరాకరించింది. తాను బీజేపీ ఎమ్మెల్యేను అని చెప్పుకున్నా ఎస్పీజీ సిబ్బంది ఎమ్మెల్యేను సభపైకి అనుమతించలేదు. ఎల్బీ స్టేడియంలో సభ జరిగే నిర్దేశిరచిన సమయం కన్నా ఆలస్యంగా వచ్చారనే కారణంతోనే ఎమ్మెల్యే రాజాసింగ్ ను ఎస్పీజీ సిబ్బంది నిలిపేసి ఉంటారని రాష్ట్ర పోలీసులు చెబుతున్నారు. కానీ, రాజాసింగ్ అనుచరులు మాత్రం ఈ వ్యవహారం పట్ల సీరియస్ గా ఉన్నారు. రాజసింగ్ ను సభకు పిలిచి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ప్రయత్నించినప్పటికీ సభా వేదికపైకి రాజాసింగ్ ను అనుమతించకపోవడంతో.. ఇక ఆయన చేసేది లేక ప్రజలతో పాటు కూర్చొన్నారు. సాధారణ కుర్చీల్లో ప్రజల మధ్యకు వచ్చి తన అనుచరులతో సహా కూర్చొని ప్రధాని ప్రసంగం విన్నారు. రాజసింగ్ లేటుగా వచ్చినందునే అనుమతి ఇవ్వవలేదని పోలీసులు అంటుండగా.. అసలు సభపైన ఉండాల్సిన వారి పేర్ల జాబితాలో రాష్ట్ర బీజేపీ తన పేరును చేర్చలేదని రాజాసింగ్ అనుచరులు చెబుతున్నారు. దీనిపై రాజాసింగ్ క్లారిటీ ఇచ్చారు. తాను సభకు ఆలస్యంగా రాలేదని స్పష్టత ఇచ్చారు. తాను నిర్దేశిత సమయం కన్నా 20 నిమిషాల ముందే సభ వద్దకు చేరుకున్నానని మోదీ చెప్పారు.

## పార్లమెంట్ ఎన్నికలవేళ గ్రామంలో రెండు గ్రూపులుగా విడిపోయిన కాంగ్రెస్ పార్టీ

- నినాదాలతో హోరెత్తిన బండ రామారం గ్రామం
- విభేదాలు పక్కన పెట్టి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం
- రేగటి రవి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు
- 15 సంవత్సరాలుగా కార్యకర్తలను, పార్టీని కాపాడుకుంటున్న చరిత్ర నాది:లిమడ్డి కృష్ణమూర్తి
- గ్రూపు రాజకీయాలు లేకుండా నాయకులను ఎమ్మెల్యే సామెల్ సమన్వయం చేయాలని కోరుతున్న గ్రామ ప్రజలు

తుంగతుర్తి మే 10 ( ప్రజా జ్యోతి)

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ లో గ్రూపు తగదాలు కేడర్‌ను అయోమయానికి గురి చేస్తున్నాయి. మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో గ్రూపులుగా విడిపోయిన ముఖ్య నాయకులు కనీసం ఎన్నికల సమయంలోనైనా ఏకతాటిపైకి రాకపోవడంతో కిందిస్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపునకు కేడర్ అంతా కలిసికట్టుగా పని చేయాల్సి ఉండగా, గ్రూపు విబేధాల కారణంగా మొక్కుబడిగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

గ్రామంలోని ముఖ్య నేతల్లో మనస్పర్థల కారణంగా రోజురోజుకూ విభేదాలు పెరుగుతున్నాయి. రేగటి రవి, ఎంపిటిసి మడ్డి



కృష్ణమూర్తి మధ్య గ్రామంలో ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఎన్నికలు రెండు రోజులు ఉండడంతో వైరం మరింతగా ముదిరింది. ఇరువురు నాయకులు ఆధిపత్యం ప్రదర్శిస్తుండటంతో కేడర్ ఆయోమయానికి గురవుతోంది. ఈ క్రమంలో ద్వితీయ స్థాయి శ్రేణులంతా రెండు వర్గాలుగా విడిపోయారు. ఇరువర్గాల నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ శుక్రవారం గడపగడపకు ఎవరికి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామంలోని చౌరస్తా వద్దకు ఇరువర్గాలు ప్రచారం చేస్తూ ఒక్కసారి ఏదురు పడడంతో పాటు ఒకరికి ఒకరు నినాదాలు చేస్తుండడంతో ఏమి జరుగుద్దోనని గ్రామ ప్రజలు భయాందోళన గురయ్యారు.

### 15 సంవత్సరాలుగా కార్యకర్తలను కాపాడుకుంటున్న చరిత్ర నాది

ముందుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిటిసి మట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా అధికారం ఉన్నా లేకున్నా నా సొంత ఖర్చులతో పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ నాటి అధికార పార్టీ ఎన్ని కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ పార్టీని కాపాడుకుంటూ వస్తున్నానని అన్నారు. ఈ క్రమంలో గతంలో అధికారం లేకపోయేసరికి కొంత మంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం గత బిఆర్ఎస్ పార్టీలో చేరి వాటిని చిన్న భిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీలో చేరి ఇందులో పనిచేస్తున్న క్యాడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు.

### విభేదాలు పక్కన పెట్టి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ జయ చంద్రారెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగటి రవి మాట్లాడుతూ.... చామల గెలుపు కోసం విభేదాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.గ్రామంలో కొందరు నాయకులు ఒంటెద్దు పోకడలు, అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.చామల గెలిస్తే ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామాభివృద్ధి కోసం కలిసికట్టుగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కార్యకర్తలు ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, నాయకులు పోడేటి యాదగిరి, నరసయ్య, ఆకారపు ఎల్లయ్య, గడ్డం శివ, వెంకటేష్, విద్యాసాగర్,ఉప్పలయ్య,అవియ్య, కోరుకొప్పుల నరేష్, చంద్రశేఖర్ రాములతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల

# పూర్తిచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన జనజాతర సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి తో పాటు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అయిన డీకే అరుణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉండి పదేళ్లు నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా సాధించలేదని అలాంటి నాయకులు మనకు అవసరమా అని ప్రశ్నించారు. డీకే అరుణ ఎంపీ కాకపోతే వచ్చే నష్టమేమీ లేదని జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపు ఎంతో అవసరం అన్నారు. ఢిల్లీలో వంశీచంద్ గళం రాష్ట్రానికి అవసరమని జిల్లా ప్రజలంతా మద్దతు ఇచ్చి లక్ష మెజారిటీతో వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టడం మనుషుల మధ్య పంచాయతీ పెట్టడం బిజెపి లక్ష్యమని అలాంటి పార్టీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో ఎంతో వెనుకబడిపోయింది అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎంపీ అభ్యర్థి సూచించిన మేరకు నియోజకవర్గం మఖ్తల్ లో డిగ్రీ కళాశాల కావాలన్నా మున్సిఫ్ కోర్టు,32 గ్రామాలకు రోడ్లు కావాలని కోరడం జరిగింది. కాబట్టి ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ ప్రాంతంలోని ముదిరాజులు వాల్మీకి బోయల సమస్యల పరిష్కారం బాధ్యత నాదని అన్నారు. ప్రజా సంక్షేమం పట్టని బిఆర్ఎస్,బిజెపిలను ఓడించాలన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఈనెల 13న జరిగే పోలింగ్ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి



చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు లేని 32 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంతానికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ఒక పార్టీ అభ్యర్థిగా తాను పోటీలో నిలవలేదని పాలమూరు భవిష్యత్తు కోసం బరిలో నిలిచినట్లు చెప్పారు. పాలమూరు ప్రజల ఆత్మగౌరవం నిలుపుకునే ఎన్నిక జరుగుతుందని బి.ఆర్.ఎస్ బిజెపిలకు ఓటుతో గుణపాఠం చెప్పి తనను ఎంపీగా గెలిపించి సేవ చేసే అవకాశం తనకు కల్పించవలసిందిగా చల్లా వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలం పెరుగుతుందన్నారు. తనను ఎంపీ అభ్యర్థిగా కాకుండా మీలో ఒకడిగా మీ బిడ్డగా గుర్తించి ఓటు వేయాల్సిందిగా వంశీచంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి, జెడ్పి చైర్పర్సన్ కే .వనజ ఆంజనేయులు గౌడ్, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల బాలకృష్ణారెడ్డి ,జి గోపాల్ రెడ్డి పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజుగౌడ్, జి. లక్ష్మారెడ్డి ,జి. రవికుమార్ యాదవ్, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, దేవర మల్లప్ప ,బోయ రవికుమార్, బి. గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు

# ఊరట

మొదటిపేజీ తరువాయి..




పిటిషన్ ను కొట్టివేయగా కేజ్రీవాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, జూన్ 2న మళ్ళీ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశించింది. కాగా, కేజ్రీవాల్ జూన్ 5వరకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కేజ్రీవాల్ అరెస్ట్ అయిన 50రోజుల తర్వాత బెయిల్ మంజూరైంది. దీంతో ఆప్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సుప్రీమ్ నిర్ణయం పట్ల ఢిల్లీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై మే 24న సమగ్ర విచారణ జరుపుతామని వాయిదా వేసింది. సిబిఐ కేసులో కవిత ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఇది మే 13న విచారణకు వచ్చే అవకాశం ఉంది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది. మార్చి 15 న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. కాగా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. కొద్దిసేపటి క్రితం ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. శుక్రవారం ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వరకు బెయిల్ ఇచ్చింది. తిరిగి జూన్ 2న సరెండర్ కావాలని ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బెయిల్ ఇచ్చినట్లు పేర్కొంది. ఇదిలా ఉంటే పార్టీ శ్రేణులనుద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడతారని మంత్రి అతిషి తెలిపారు. జైలు నుంచి బయటకు రాగానే కేజ్రీవాల్‌కు పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్, కుమార్తె, ఆప్ మంత్రులు, నాయకులు ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

భద్రతా బలగాలు శుక్రవారం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలోనే ఇరుపక్షాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనా స్థలం నుంచి 10మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, భద్రత సిబ్బంది సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. స్థానికంగా గాలింపు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఇదిలాఉండగా.. గత నెల 16న కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద ఎదురుకాల్పుల ఘటన ఇది. అనంతరం



ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించారు. ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. గత కొన్ని నెలలుగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది..ఏప్రిల్ 16న రాష్ట్రంలోని కంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులు చనిపోయారు. లొంగి పోవాలని, పునరావాసం కల్పిస్తమని ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తుతో కొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967